# మహి న్యూస్

www.mahinewsindia.com

MAHI NEWS

Epaper: https://epaper.mahinewsindia.com

తెలుగు దినపత్రిక



విలేకరులు కావలెను

మహి న్యూస్

ఆంధ్రప్రదేశ్‌లో వెలువడుతున్న మహి న్యూస్ తెలుగు దినపత్రికకు ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ, మండలాల విలేకరులు కావలెను. తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలను రాయగలిగే ఉన్న వారికి, వార్తలను టైపు చేయగలిగే ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

-: సంప్రదించండి :-

9059585898



ఆంధ్రప్రదేశ్,తెలంగాణ. | సంపుటి : 02 | సంచిక : 175 | ఎడిటర్ : నీలి రామసుబ్బయ్య, | పేజీలు : 8 | వెల రూ. 2 | శనివారం -26 - సెప్టెంబర్ - 2026

Published From :YSR Kadapa circulated by Kurnool I Anatapuram I Chittoor I East & West Godavari I Guntur I Krishna I Nellore I Srikakulam I Visakhapatnam I Vijayanagaram I Prakasham & Hyderabad & Telangana


## యూపీఐ లావాదేవీలపై చార్జీలు.. వినియోగదారులకు భారం లేదన్న నిర్మలా సీతారామన్



ఎండీఆర్ చార్జీలపై వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్న నిర్మల

ఈ చార్జీలు కేవలం వ్యాపారులకు మాత్రమే పరిమితమని స్పష్టీకరణ

నిబంధనలపై అవగాహన లోపం వల్లే అపోహలు వ్యాపిస్తున్నాయని వ్యాఖ్య

## అమెరికాతో చర్చలకు ఇరాన్ 7 రోజుల ఫార్ములా



అమెరికాతో చర్చలకు ఇరాన్ నుంచి కొత్త ప్రతిపాదన

ఏడు రోజుల్లో చర్చలు పునఃప్రారంభించాలని ఫార్ములా

హర్మూజ్ జలసంధిని తెరిచేందుకు సిద్ధమని వెల్లడి

మధ్యవర్తుల ద్వారా అమెరికాకు చేరిన ప్రతిపాదన

ఇరాన్ అణుకార్యక్రమంపై ఇంకా కొనసాగుతున్న ప్రతిష్టంభన



## వంశధార, నాగావళికి పోటెత్తిన వరద.. మొదటి ప్రమాద హెచ్చరికలు జారీ

- భారీ వర్షాలతో వంశధార, నాగావళి నదులకు వరద ఉధృతి
- గొట్టా బ్యారేజ్ వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ
- నారాయణపురం ఆనకట్ట వద్ద కూడా మొదటి ప్రమాద హెచ్చరిక
- నదీ పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన
- నదుల్లోకి ఈత, చేపల వేటకు వెళ్లొద్దని విపత్తుల సంస్థ హెచ్చరిక

## నవంబర్ 1 నుంచి ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లు..

37 లక్షల టన్నుల సేకరణ లక్ష్యం: నాదెండ్ల మనోహర్



- విజయవాడలో పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో వర్క్‌షాప్
- రాష్ట్ర వ్యాప్తంగా 2,619 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్న నాదెండ్ల
- ధాన్యం తరలించేందుకు 31 వేల వాహనాలను అందుబాటులో ఉంచనున్నట్లు వెల్లడి

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో ఖరీఫ్ ధాన్యం సేకరణ

## కాకినాడ, నెల్లూరులలో ఇండస్ట్రియల్ పార్కులు, రిఫైనరీలు స్థాపించాలి

### అహ్మదాబాద్ పర్యటనలో పారిశ్రామిక దిగ్గజాలతో మంత్రి లోకేశ్ వరుస సమావేశాలు

- ★ టొరెంట్, వెల్స్‌పన్, ఆస్ట్రల్.. అహ్మదాబాద్‌లో రెండో రోజు కూడా నారా లోకేశ్ బిజీబిజీ
- ★ క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టుల కోసం ఏపీని ఎంచుకోవాలని టొరెంట్ గ్రూప్‌కు పిలుపు
- ★ విశాఖలో టైర్ల తయారీ, డేటా సెంటర్ల ఏర్పాటుపై పలు సంస్థలతో కీలక చర్చలు
- ★ లోకేశ్ ప్రతిపాదనలను పరిశీలిస్తామని సానుకూలంగా స్పందించిన కంపెనీలు



అమరావతి: ఏపీకి పెట్టుబడులే లక్ష్యంగా ఏపీ ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ విస్తృత పర్యటనలు కొనసాగిస్తున్నారు. గుజరాత్ లోని అహ్మదాబాద్ టూర్‌లో భాగంగా రెండో రోజైన శుక్రవారం ఆయన పలు పారిశ్రామిక దిగ్గజాలతో సమావేశమయ్యారు. రాష్ట్రానికి భారీ పెట్టుబడులను ఆకర్షించడమే ధ్యేయంగా ఏడు ప్రముఖ సంస్థల అధిపతులు, ప్రతినిధులతో చర్చలు జరిపారు. క్లీన్ ఎనర్జీ, ఫార్మా, టెక్స్‌టైల్స్, మౌలిక సదుపాయాలు, డేటా సెంటర్లు, తయారీ వంటి కీలక రంగాల్లో ఏపీలో ఉన్న అవకాశాలను వారికి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ పారిశ్రామిక విధానాలు, మిగతా 2 లో



## గంగమ్మ ఒడికి ఖైరతాబాద్ మహాగణపతి... ప్రశాంతంగా ముగిసిన నిమజ్జనం

హుస్సేన్‌సాగర్‌లో ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జనం పూర్తి

69 అడుగుల పంచముఖ గణపతిగా దర్శనమిచ్చిన విగ్రహం

క్రేన్ నంబర్ 4 వద్ద మధ్యాహ్నం 2.15 గంటలకు నిమజ్జనం

## దీన్‌దయాళ్ ఆలోచనలే వికసిత్ భారత్‌కు దిక్సూచి: ప్రధాని మోదీ

### దీన్‌దయాళ్ జయంతి సందర్భంగా మోదీ నివాళి

- వ్యక్తి ప్రగతి సమాజ హితంతో ముడిపడి ఉండాలన్నదే దీన్‌దయాళ్ సిద్ధాంతమని వెల్లడి
- అభివృద్ధి ఫలాలు అందరికీ అందాలనేదే అంత్యోదయ లక్ష్యమని వ్యాఖ్య



ఢిల్లీ: స్వదేశీ భావజాలంతో దేశాభివృద్ధికి ప్రత్యేక దృక్పథాన్ని అందించిన మహనీయుడు పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ అని ప్రధాని మోదీ కొనియాడారు. మిగతా 2 లో

## ఓటర్ల జాబితాలో పేర్ల తొలగింపు.. ఫారం 7 అంటే ఏమిటి?.. ఎప్పుడు వాడాలి?

### చనిపోయిన, చిరునామా మారిన వారి పేర్లను తీసివేయడానికి ఇది ఉపయోగం

అదే నియోజకవర్గంలోని ఏ ఓటరైనా ఫారం 7 ద్వారా అభ్యంతరం చెప్పవచ్చు

దరఖాస్తు తర్వాత క్షేత్రస్థాయి విచారణ జరిపి తుది నిర్ణయం

తప్పుడు సమాచారంతో ఫారం 7 దాఖలు చేస్తే ఏడాది జైలు శిక్ష



అమరావతి: భారత ప్రజాస్వామ్య ప్రక్రియలో ఓటర్ల జాబితా అత్యంత కీలకమైనది. ఈ జాబితా కచ్చితంగా, పారదర్శకంగా ఉండటం ఎన్నికల నిష్పక్షపాతానికి పునాది. ఈ క్రమంలో, జాబితాలో అనర్హుల పేర్లను చేర్చడాన్ని నిరోధించడానికి లేదా ఇప్పటికే ఉన్న అనర్హుల పేర్లను తొలగించడానికి భారత ఎన్నికల సంఘం మిగతా 2 లో



## రేవంత్ రెడ్డికి 'బెస్ట్ పబ్లిక్ సర్వెంట్' అవార్డు

- కేరళకు చెందిన అర్షదాన్ ముహమ్మద్ ఫౌండేషన్ పురస్కారం
- ప్రజా సంక్షేమ పాలనకు లభించిన జాతీయ గుర్తింపు
- కేరళలోని నిలంబూర్‌లో నేడు అవార్డు ప్రదానోత్సవం
- కార్యక్రమానికి హాజరయ్యేందుకు కేరళ వెళ్లిన సీఎం

## రాష్ట్రంలో నిత్యం ఎదురవుతున్న ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం

### రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం

- 'తెలంగాణ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, రోడ్ అండ్ రైల్ సేఫ్టీ బ్యూరో' ను ఏర్పాటు
- 'రాష్ట్ర రోడ్డు భద్రతా మండలి' పరిధిలో ఈ కొత్త వ్యవస్థ ముఖ్యమంత్రి పరిధిలో పనిచేస్తుంది
- 24 గంటలూ అందుబాటులో ఉండేలా ఒక 'రోడ్ యాక్సిడెంట్ రెస్పాన్స్ ఆఫీసర్'

హైదరాబాద్: రాష్ట్రంలో నిత్యం ఎదురవుతున్న ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. ట్రాఫిక్ నిర్వహణ అంటే కేవలం చలానాలు విధించడం, వసూలు చేయడమే కాకుండా, శాస్త్రీయ పద్ధతుల్లో ట్రాఫిక్‌ను నియంత్రించడం, అత్యవసర వైద్య సాయం అందించడమే లక్ష్యంగా 'తెలంగాణ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, రోడ్ అండ్ రైల్ సేఫ్టీ బ్యూరో' ను ఏర్పాటు చేశారు. 'రాష్ట్ర రోడ్డు భద్రతా మండలి' పరిధిలో ఈ కొత్త వ్యవస్థ ముఖ్యమంత్రి గారి పరిధిలో పనిచేస్తుంది. ఆ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు (జీవో 135) జారీచేసింది. మిగతా 2 లో



## అధికారాన్ని అడ్డుపెట్టుకుని రాజ్యాంగ విలువలను కాలరాస్తే న్యాయస్థానాలు చూస్తూ ఊరుకోవు



- సుప్రీం తీర్పు.. రేవంత్‌కు చెంపపెట్టు
- కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇది గట్టి గుణపాఠం'
- "దేశవ్యాప్తంగా 'సంవిధాన్ బచావో' అంటూ రాజ్యాంగ పరిరక్షణ గురించి రాహుల్‌గాంధీ మాట్లాడుతున్నారు
- కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన మిగతా ఎమ్మెల్యేలతోనూ రాజీనామా చేయించండి

RNI : APTEL/25/A0108 www.mahinewsindia.com epaper: https://epaper.mahinewsindia.com

## కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి




వికారాబాద్ జిల్లా పరిగి (మహి న్యూస్): కుల్కచర్ల మండల కేంద్రంలో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ డబ్బులను అవసరానికి సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళల అభ్యున్నతే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ భీమ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు, బ్లాక్ బి అధ్యక్షులు భరత్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోపాల్ నాయక్, పాంబండ దేవాలయ చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి, చౌడపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు చంద్రశేఖర్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ అశోక్, కాంగ్రెస్ నాయకులు రామ్మోహన్ శర్మ, శివరాం, కృష్ణారెడ్డి, రవీందర్, వెంకటయ్య గౌడ్, రామ్ లాల్, శ్రీనివాస్, జంగయ్య, ఎల్లయ్య భారత్ రెడ్డి, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యారణ్యపురి కాలనీలో పెన్షన్ వెరిఫికేషన్... కౌన్సిలర్ హబీ బున్నీసా అయూబ్

**ప్రభుత్వ పథకాలు అర్హులైన వారికి కచ్చితంగా అందుతాయి**

**కాలనీవాసులకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ సంక్షేమ పథకాలు చేరేలా చూస్తాను**



వికారాబాద్ జిల్లా పరిగి (మహి న్యూస్): మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులో కౌన్సిలర్ హబీబున్నిసా అయ్యుబ్ ఆధ్వర్యంలో పెన్షన్ దరఖాస్తుల వెరిఫికేషన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైన లబ్ధిదారుల ఫారాలను పరిశీలించి, అవసరమైన వివరాలను ధృవీకరించడం జరిగింది.అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరేలా కృషి చేస్తామని కౌన్సిలర్ హబీబున్నిసా అయ్యుబ్ తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డే అంజి, శివాజీ, సైదుల్, ముజామిల్, తదితరులు పాల్గొన్నారు.

## పరిగికి సివిల్ కోర్టు మంజూరు.. ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి

**పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డిని పరిగి బార్ అసోసియేషన్ న్యాయవాదులు ఎమ్మెల్యే నివాసంలో ఘనంగా సన్మానించి సీట్లు తినిపించారు**





వికారాబాద్ జిల్లా పరిగి (మహి న్యూస్): పరిగికి సివిల్ కోర్టు మంజూరు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేయడంతో పరిగి బార్ అసోసియేషన్ న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పరిగిలోని ఎమ్మెల్యే నివాసంలో పరిగి ఎమ్మెల్యే టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్ డా. టి.రామ్మోహన్ రెడ్డి గారిని న్యాయవాదులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం జీవో ఎంఎస్ నంబర్+.59, తేదీ 24-09-2026 ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 200 కొత్త అదనపు జూనియర్ సివిల్ జడ్జి-కమ్-అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ కోర్టులను మంజూరు చేసింది.ఇందులో వికారాబాద్ జిల్లాలో పరిగికి ఒక కోర్టు మంజూరైంది. పరిగికి సివిల్ కోర్టు మంజూరు కావడంలో ఎమ్మెల్యే డా. టి. రామ్మోహన్ రెడ్డి చేసిన కృషికి న్యాయవాదులు అభినందనలు తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న కోర్టు మంజూరు కావడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే గారికి పుష్పగుచ్ఛం అందించి,శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.టి.రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ..పరిగికి సివిల్ కోర్టు మంజూరు కావడం ప్రజలకు, న్యాయవాదులకు ఎంతో సంతోషకరమైన విషయమన్నారు. న్యాయ సేవలు ప్రజలకు మరింత చేరువ కావడానికి ఈ కోర్టు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. కోర్టు మంజూరుకు కృషి చేసిన పరిగి బార్ అసోసియేషన్ న్యాయవాదులకు ఆయన అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క కి పరిగి ప్రజలు, న్యాయవాదుల తరపున ఎమ్మెల్యే డా. టి. రామ్మోహన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## టీచర్స్ కాలనీ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి

**-పట్టణ అధ్యక్షుడు గుండెల రామకృష్ణారెడ్డి**





వికారాబాద్ జిల్లా పరిగి (మహి న్యూస్): పరిగి మున్సిపల్ 12వ వార్డు శ్రీ వెంకటేశ్వర కాలనీలో 11కెవి పాత లైన్ కు సంబంధించిన ఇనుప స్తంభం రోడ్డు మధ్యలో ఒకవైపుకు ఒరిగి ఉండడంతో ఇబ్బంది పడుతున్న కాలనీవాసులు 12 వార్డ్ ఇంచార్జ్, పరిగి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి దృష్టికి తీసుకు పోగా ఈ విషయాన్ని పరిగి గౌరవ ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి గారికి తెలియజేసిన వెంటనే స్పందించి పరిగి ఏఈ కి చెప్పగా సమస్యను వెంటనే పరిష్కరించడం జరిగింది. ఎన్నో ఏళ్లుగా ఉన్న ఈసమస్యను పరిష్కరించిన పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి కి, ఏడి గకి, ఏఈ హరికృష్ణ కి, మున్సిపల్ చైర్మన్ రజిత వెంకటేష్ కి, వైస్ చైర్మన్ కమల్ కి పరిగి పట్టణ అధ్యక్షులు గుండేపల్లి రామకృష్ణారెడ్డి కి ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాకంచెర్ల పెంటన్న కి, కాంగ్రెస్ పార్టీ పరిగి జనరల్ సెక్రెటరీ పడమటి శ్రీనివాస్ కి కాలనీవాసులు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

## సుంకరపాలెంలో ఘనంగా వినాయక నిమజ్జనం



తాళ్లరేవు, మహి న్యూస్, సెప్టెంబర్ 25: మండలంలోని సుంకరపాలెం సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ వీధి గుత్తులవారి పేటలో కొలువైన శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి 44వ గణపతి నవరాత్రి మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా ముగిశాయి. ఉత్సవాల ముగింపు సందర్భంగా బుధవారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం మేళతాళాలు, భక్తుల నినాదాల మధ్య భారీ ఊరేగింపుగా విగ్రహాన్ని నిమజ్జనానికి తరలించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడికి ప్రత్యేక పూజలు, భజనలు నిర్వహించారు. నిమజ్జన కార్యక్రమంతో సుంకరపాలెంలో పండుగ వాతావరణం నెలకొంది. కాగా, గురజాపు మసేను, సత్యవేణి దంపతులు శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి పంచలోహ విగ్రహాన్ని ఆలయానికి బహూకరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఆలయ నిర్మాణం ప్రారంభమైన నాటి నుంచి అభివృద్ధికి సహకరిస్తున్న తాళ్లరేవు మండల సాగునీటి సంఘం చైర్మన్ వేగేశ్న భాస్కర్ రాజును ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు, ఆలయ కమిటీ నిర్వాహకులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పరిగిలో 30 సంవత్సరాల నుంచి జరగని అభివృద్ధి ఇప్పుడు జరుగుతుంది

**-పరిగి మున్సిపల్ చైర్ పర్సన్ కుడుముల రజిత వెంకటేష్.**

- పరిగిలో ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి సహాయ సహకారాలతో పరిగి మున్సిపల్ లో అభివృద్ధి పనులు..
- వారం రోజుల్లో రెండు కోట్ల నిధులతో అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుంది..
- అభివృద్ధిని చూసి జీర్ణించుకోలేక కొంతమంది తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు ఇది సరికాదు!
- పరిగిలో జరుగుతున్న అభివృద్ధి పనులు మీకు కనిపించడం లేదా? అయితే కళ్ళకు అద్దాలు పెట్టుకొని చూడండి!
- అవసరమైతే అభివృద్ధికి సహకరిస్తూ సలహాలు సూచనలు చేయండి!
- అభివృద్ధి జరుగుతున్న సమయంలో దయచేసి అడ్డంకులు పెట్టకండి!
- నాయకులు మీకు అభివృద్ధి కనిపిస్తుందో లేదో కానీ! మున్సిపల్ ప్రజలు అభివృద్ధిని గమనిస్తున్నారు.




వికారాబాద్ జిల్లా పరిగి (మహి న్యూస్): పరిగి కేంద్రంలో గత 30 సంవత్సరాలుగా జరగని అభివృద్ధి పనులు ఇప్పుడు శరవేగంగా సాగుతున్నాయని పరిగి మున్సిపల్ చైర్ పర్సన్ కుడుముల రజిత వెంకటేష్ అన్నారు. శుక్రవారం పరీ మున్సిపల్ కేంద్రంలోని ఆరో వార్డులో గంజి రోడ్డులో మీడియాతో మాట్లాడుతూ సైడ్ డ్రైనేజ్ పనులు పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి సహాయ సహకారాలతో శరవేగంగా సాగుతున్నాయని అభివృద్ధి ధ్యేయంగా ముందుకు పనులు సాగుతున్నాయని ఈ విషయం పరిగి మున్సిపల్ పరిధిలోని ప్రజలందరికీ తెలుసని కానీ మరి కొంతమంది నాయకులు కావాలని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. మీరు మీ కళ్ళతో చూడండి! లేదంటే కళ్ళకు అద్దాలు పెట్టుకోండి! అభివృద్ధి కనిపిస్తుంది అని మున్సిపల్ చైర్ పర్సన్ అభివృద్ధి గురించి ఆలోచించే వారికి సూచనలు చేశారు. జిల్లాలోనే పరిగి మున్సిపల్ ని పరిగె ఎమ్మెల్యే టీ రామ్మోహన్ రెడ్డి సహాయ సహకారాలతో ఆదర్శ మున్సిపాలిటీగా నిలిపేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని పరిశీలి మున్సిపల్ చైర్ పర్సన్ కుడుముల రజిత వెంకటేష్ తెలిపారు. గతంలో పరిగి కేంద్రంలో అభివృద్ధి ఎట్లా ఉండే ఈరోజు ఏ విధంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ఇంకా అభివృద్ధి పనులు చేసేందుకు మీ సలహాలు సూచనలు అందించి సహకరించాలని కోరారు. పనికి మున్సిపల్ అభివృద్ధిలో మీ వంతు సహాయ సహకారాలు ఉండాలని మీ సహాయ సహకారాలు పరిగి మునిసిపల్ను అభివృద్ధి పడడంలో మీరు పూర్తిస్థాయిలో సహకరించాలని అప్పుడే సంపూర్ణమైన అభివృద్ధి సాధ్యమవుతుందని పరిగి మున్సిపల్ చైర్ పర్సన్ కుడుముల రజిత వెంకటేష్ అన్నారు. పరిగి మున్సిపల్ కేంద్రంలో అభివృద్ధి పనులు చేయడంలో ప్రతిపక్ష పార్టీల నాయకులు సహకరించి అభివృద్ధికి తోడ్పడాలని పరిగి మున్సిపల్ చైర్ పర్సన్ ఉడుముల రజిత వెంకటేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో పరిగి మున్సిపల్ వైస్ చైర్మన్ కమల్ హనుమంతు, పరిగి పట్టణ అధ్యక్షుడు గుండెల రామకృష్ణారెడ్డి, పరిగి మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు ఆమెంజనేయులు, దస్కల్ కౌన్సిలర్ అక్కమ్మ తనయుడు బాలు, పరిగి పిఎసిఎస్ డైరెక్టర్ పర్స మోని నర్సింలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు

## ఎస్ ఐ ఆర్ కచ్చితంగా క్షేత్రస్థాయిలో పరిశీలన జరపాలి!

**– తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**






వికారాబాద్ జిల్లా పరిగి (మహి న్యూస్): ఎస్ ఐ ఆర్ -2026 (ఓటర్ల సమగ్ర సవరణ ) పారదర్శకతతో ఖచ్చితమైన పరిశీలన జరపాలని, క్షేత్రస్థాయిలో ప్రక్రియను పరిశీలించిన తెలంగాణా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి, అన్నారు. వికారాబాద్ జిల్లాలో చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ ఐ ఆర్-2026) ప్రక్రియను ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా, పూర్తి పారదర్శకంగా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ దీపక్ తివారి లతో కలిసి ఆలంపల్లి,169, 170,శివా రెడ్డి పెట్ 133,134 పోలింగ్ స్టేషన్ల ను సందర్శించి క్షేత్రస్థాయిలో ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ( ఎస్ ఐ ఆర్) ప్రక్రియను పరిశీలించారు. ఓటర్లు సరి అయిన ధ్రువపత్రాలు సమర్పించనిచో ఆర్ ఐ ద్వార పంచనామా చేయాల్సి ఉంటుందని అన్నారు. ఇప్పటి వరకు ఎన్ని నోటిసులు జారి చేసారు, ఇంకా చేయాల్సినవి ఎన్ని బి ఎల్ ఓ లతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరము కలెక్టరేట్ కార్యాలయ సమావేశము హాలు నందు వికారాబాద్, పరిగి, కోడంగల్ నియోజకవర్గాలకు సంబంధించి ఇ ఆర్ ఓ లు , తహసిల్దార్ల తో సమీక్ష సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా సి ఇ ఓ మాట్లాడుతూ ఓటర్ల వివరాల పరిశీలన, పాత ఓటర్ల జాబితాలతో మ్యాపింగ్, నో మ్యాపింగ్ , అనోమలిష్ వంటి కేటగిరీలపై ప్రత్యేక దృష్టి సారించాలని సి ఓ ఓ సూచించారు. అర్హత కలిగిన ఏ ఒక్క ఓటరు పేరు కూడా జాబితా నుండి తొలగిపోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, అదే సమయంలో అనర్హులు, డూప్లికేట్ ఎంట్రీలు, చిరునామా మార్పులు తదితర అంశాలను నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో పెండింగ్లో ఉన్న వాటిని నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని, ప్రతి దరఖాస్తు, అభ్యంతరం, నోటీసు, ఫైల్ డిస్పోజల్ వివరాలను రికార్డుల్లో సక్రమంగా నమోదు చేయాలని ఆదేశించారు. అవసరమైన సందర్భాల్లో సంబంధిత ఓటర్లకు నోటీసులు జారీ చేసి, వారి అభ్యంతరాలు, వివరణలను నిబంధనల ప్రకారం పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. ప్రతి బూత్ స్థాయి (బి ఎల్ ఓ) క్షేత్రస్థాయి సిబ్బంది తమ పరిధిలోని ఓటర్ల వివరాలను బాధ్యతాయుతంగా పరిశీలించాలని తెలిపారు. ఇంటి ఇంటి వెరిఫికేషన్, డాక్యుమెంట్ల పరిశీలన, డేటా ఎంట్రీ, మ్యాపింగ్ తదితర ప్రక్రియల్లో అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో ఎదురయ్యే సాంకేతిక లేదా క్షేత్రస్థాయి సమస్యలను వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని, మనం చేస్తున్న పని ప్రతి ఒక్కరికి తెలిసేలా చేయాలనీ ,రాజకీయ నాయకులతో సమావేశాలు ఏర్పాటు చేయాలనీ, సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ప్రతి దశను సమర్థవంతంగా పూర్తి చేయాలని సూచించారు. నిర్దేశిత కాలపరిమితిలో ప్రక్రియను పూర్తి చేసేందుకు నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని తెలిపారు. ఈ సమావేశములో అదనపు కలెక్టర్ వెంకటా చారి, ట్రైనీ కలెక్టర్ సచిన్ బస్వరాజ్ గుటుర్, డి ఎస్ పి అంజయ్య , డి ఆర్ ఓ స్వర్ణ లత, ఆర్ డి ఓ వాసు చంద్ర, వికారాబాద్ , పరిగి, కోడంగల్ మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు , సంబంధిత ఎన్నికల అధికారులు, సంబంధిత అధికారులు, తదితరలు పాల్గొన్నారు.

## కనకాలపేటలో ఘనంగా దేవి శరన్నవరాత్రుల రాట ముహూర్తం...



యానాం, మహి న్యూస్, సెప్టెంబర్ 25: యానాం శివారు కనకాలపేట గ్రామంలో కొలువై ఉన్న శ్రీ దుర్గాదేవి ఆలయంలో దేవి శరన్నవరాత్రి మహోత్సవాలకు శుక్రవారం ఘనంగా రాట ముహూర్తం నిర్వహించారు. ఆలయ అర్చకులు కోణంభట్ల శ్రీరామచంద్రమూర్తి, సాయి సతీష్ శర్మల బ్రహ్మత్వంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక యువ నాయకుడు పోలిశెట్టి చిట్టినాయుడు, ఝాన్సీలక్ష్మి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి రాట ముహూర్తం చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఏడాది శ్రీ దుర్గాదేవి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి మహోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఈ ఏడాది కూడా ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు కనకాల కృష్ణ, పోలిశెట్టి రామకృష్ణ, కనకాల సూరిబాబు, కనకాల సత్తిబాబు, మల్లిపూడి గోవిందు తదితరులతో పాటు కనకాలపేట గ్రామ ప్రజలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు.. కాలువలపై ప్రత్యేక నిఘా



తాళ్లరేవు, మహి న్యూస్, సెప్టెంబర్ 25: తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కాలువల పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని తాళ్లరేవు మండల సాగునీటి సంఘం డిస్ట్రిబ్యూటర్ కమిటీ అధ్యక్షులు వేగేశ్న భాస్కర్‌రాజు తెలిపారు. శుక్రవారం తాళ్లరేవు మండలం ఇంజరం వద్ద జరుగుతున్న కాలువల శుభ్రత, ఉపాధి హామీ పనులను స్థానిక టీడీపీ నాయకులు ఆకెళ్ల నాగేశ్వరరావు, కావూరి శ్రీనివాస్, రేలంగి శ్రీకాంత్‌లతో కలిసి భాస్కర్‌రాజు పరిశీలించారు. కాలువల్లో పేరుకుపోయిన చెత్త, పూడికను తొలగించి నీటి ప్రవాహానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. భారీ వర్షాల కారణంగా పొలాల్లో నిలిచిన నీరు త్వరితగతిన బయటకు వెళ్లేలా కాలువల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. నీటి ప్రవాహానికి అడ్డంకులు ఏర్పడే ప్రాంతాలను గుర్తించి అవసరమైన చోట్ల యుద్ధప్రాతిపదికన శుభ్రత పనులు చేపడుతున్నట్లు చెప్పారు. ఇంజరం అగ్రహారం నుంచి అరటికాయలంక వరకు వెళ్లే కాలువను ఉపాధి హామీ పథకం ద్వారా శుభ్రం చేయిస్తున్నామని భాస్కర్‌రాజు వెల్లడించారు. రైతులకు సాగునీటి పరంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం, సాగునీటి సంఘం సమన్వయంతో అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

## సుంకరపాలెం బైపాస్‌లో ఇష్టారాజ్యంగా వాహనాల పార్కింగ్

**పాత ఇనుము చెత్తతో వాహనదారులకు ఇబ్బందులు.**



తాళ్లరేవు, మహి న్యూస్, సెప్టెంబర్ 25: కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం సుంకరపాలెం బైపాస్‌లో జాతీయ రహదారి--216ను ఆనుకుని వాహనాలను ఇష్టారాజ్యంగా పార్కింగ్ చేస్తుండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రమాదాల నివారణకు కోరంగి పోలీసులు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి, వాహనాలను రహదారి పక్కన నిలపవద్దని సూచించినప్పటికీ కొందరు వాటిని బేఖాతరు చేస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా బైపాస్ రహదారి వెంబడి సుమారు అర కిలోమీటరు మేర పాత ఇనుము, ఇతర వ్యర్థాలను పేరుకుపోయేలా వేయడంతో రహదారి పరిసరాలు ఇబ్బందికరంగా మారాయి. వాహనాలు పార్కింగ్ చేయడం, చెత్తను రహదారి పక్కన వేయడం వల్ల రాకపోకలకు ఆటంకం ఏర్పడటంతో పాటు ప్రమాదాల ముప్పు ఉందని స్థానికులు చెబుతున్నారు. ఈ సమస్యపై పలుమార్లు పత్రికల్లో కథనాలు ప్రచురితమైనప్పటికీ, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సమస్య పరిష్కారం కాలేదని స్థానికులు పేర్కొంటున్నారు. అధికారులు పట్టించుకోకుండా వ్యవహరిస్తున్న తీరుపై వారు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితుల వెనుక కొందరు ప్రభావశీలుల అండదండలు ఉన్నాయనే అనుమానాలను స్థానికులు వ్యక్తం చేస్తున్నప్పటికీ, దీనిపై అధికారికంగా ఎలాంటి నిర్ధారణ లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి జాతీయ రహదారి పక్కన అక్రమంగా నిలిపిన వాహనాలను తొలగించడంతో పాటు పాత ఇనుము, వ్యర్థాలను తొలగించి రహదారి పరిసరాలను శుభ్రపరచాలని స్థానికులు కోరుతున్నారు. ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఐ.పోలవరం మండల పరిషత్ ప్రత్యేక అధికారిగా సత్యనారాయణ...



ఐ.పోలవరం, మహీ న్యూస్ , సెప్టెంబర్ 25: డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఐ.పోలవరం మండల పరిషత్ ప్రత్యేక అధికారిగా జిల్లా ఆడిట్ అధికారి ఎ.వి.వి. సత్యనారాయణ నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం ఐ.పోలవరం మండల పరిషత్ కార్యాలయంలో ఆయన ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది సత్యనారాయణకు స్వాగతం పలికారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం మండల పరిషత్ పరిపాలనా అంశాలు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అధికారులు, సిబ్బంది ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టిన సత్యనారాయణకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా పార్టీ అధ్యక్షులు గుత్తుల సాయితో కలిసి మురమళ్లలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజును మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడారు. కావాలంటే దీనిని ఈనాడు/సాక్షి తరహాలో మరింత పత్రికా భాషలో, లేదా చిన్న న్యూస్ స్క్రిప్ట్‌గా కూడా మార్చగలను.



# జిల్లా పరిషత్ ప్రత్యేక అధికారిగా కలెక్టర్ ఓ.ఆనంద్ బాధ్యతల స్వీకరణ

**ముగిసిన జిల్లా పరిషత్ పాలకవర్గం పదవీకాలం**

**రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రత్యేక అధికారిగా బాధ్యతలు**

**జడ్పీ పరిపాలనను పర్యవేక్షించనున్న జిల్లా కలెక్టర్**





అనంతపురం, సెప్టెంబర్ 25: (మహి న్యూస్): అనంతపురం జిల్లా పరిషత్ ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతపురం నగరంలోని జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆయన ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టారు. జిల్లా పరిషత్ పాలకవర్గం పదవీకాలం గురువారంతో ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్‌ను ప్రత్యేక అధికారిగా నియమించారు. ఈ నేపథ్యంలో శుక్రవారం జిల్లా పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. జిల్లా పరిషత్ పరిధిలోని పరిపాలనా వ్యవహారాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రత్యేక అధికారి హోదాలో కలెక్టర్ పర్యవేక్షించనున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ విజయలక్ష్మి, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులందరూ తప్పనిసరిగా అల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలి

**నులిపురుగుల నివారణతో పిల్లల్లో రక్తహీనతకు అడ్డుకట్ట**

**ఆరోగ్యంగా ఉండాలంటే అల్బెండజోల్ మాత్రలు తీసుకోవాలి**

**ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది సమక్షంలో మాత్రల పంపిణీ**

**మధ్యాహ్న భోజనం తీసుకోవడంతో పాటు క్రీడల్లోనూ చురుగ్గా పాల్గొనాలి**

**విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించిన కలెక్టర్ ఓ.ఆనంద్**



అనంతపురం, సెప్టెంబర్ 25: (మహి న్యూస్): పాఠశాల విద్యార్థులందరూ తప్పనిసరిగా అల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సూచించారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా గుంతకల్లు మండలం నాగసముద్రం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు అందించే కార్యక్రమాన్ని శుక్రవారం కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నులిపురుగుల వల్ల కలిగే వివిధ ఆరోగ్య సమస్యలు, రక్తహీనత నుంచి పిల్లలను కాపాడేందుకు ప్రతి విద్యార్థి అల్బెండజోల్ మాత్రలు తీసుకోవాలని సూచించారు. విరేచనాలు వంటి ఆరోగ్య సమస్యల కారణంగా పిల్లలు తరచూ పాఠశాలకు దూరమయ్యే పరిస్థితి ఉంటుందని తెలిపారు. పిల్లలకు సరైన పోషకాహారం అందడంతో పాటు మంచి ఎత్తు, బరువు, శారీరక బలం పెరగాలంటే నులిపురుగుల నివారణ మాత్రలు తీసుకోవడం అవసరమని చెప్పారు. ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది సమక్షంలో ప్రతి విద్యార్థికి మాత్రలు అందించి, వారు అక్కడికక్కడే వేసుకునేలా చర్యలు తీసుకుంటారని తెలిపారు. విద్యార్థులు మాత్రలను పక్కన పడేయకుండా సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అల్బెండజోల్ మాత్రలు సురక్షితమైనవని, వాటి వినియోగంపై విద్యార్థులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ తెలిపారు. చదువుతో పాటు విద్యార్థులు క్రికెట్, కబడ్డీ, వాలీబాల్ వంటి క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొనాలని సూచించారు. పాఠశాలలో అందించే మధ్యాహ్న భోజనాన్ని సక్రమంగా తీసుకుని ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు ఆర్డీఓ శ్రీనివాస్, డివిజనల్ అభివృద్ధి అధికారి జి.ఎన్.ఎస్.రెడ్డి, ఇన్‌చార్జి తహసీల్దార్ పుణ్యవతి, ఎంపీడీఓ దేవదాసు, ఆర్బీకే పీఓ డాక్టర్ విష్ణుమూర్తి, వైద్యాధికారి నవీన్ కుమార్, మండల విద్యాశాఖ అధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన నంద్యాల జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం ప్రారంభం

**పరిపాలనా కార్యకలాపాల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి**

**గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు సమర్థవంతమైన పాలనకు చర్యలు**

**నంద్యాల జిల్లా ప్రజా పరిషత్‌కు 45 మంది ఉద్యోగుల కేటాయింపు**

**జిల్లా కలెక్టర్, ప్రత్యేక అధికారి జి.రాజకుమారి**



నంద్యాల, సెప్టెంబర్ 25: (మహి న్యూస్): నూతనంగా ఏర్పాటైన నంద్యాల జిల్లా ప్రజా పరిషత్ పరిపాలనా కార్యకలాపాలను సజావుగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారి జి.రాజకుమారి తెలిపారు. శుక్రవారం



నంద్యాల మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలోని మండల వనరుల కేంద్రం భవనంలో ఏర్పాటు చేసిన నూతన జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నూతన నంద్యాల జిల్లా ప్రజా పరిషత్ పరిపాలనా వ్యవస్థకు శ్రీకారం చుట్టడం సంతోషంగా ఉందన్నారు. నూతన జిల్లాకు, నూతన జిల్లా ప్రజా పరిషత్‌కు తాత్కాలిక భవనంలో పరిపాలనా కార్యకలాపాలు ప్రారంభించే అవకాశం కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. నంద్యాల జిల్లా ప్రజా పరిషత్ తొలి ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించడం సంతోషంగా ఉందన్నారు.

### గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు సమర్థవంతమైన పరిపాలన

పరిషత్ వ్యవస్థ ప్రజలు, ప్రజాప్రతినిధులతో నేరుగా అనుసంధానమై పనిచేసే కీలకమైన స్థానిక పాలనా వ్యవస్థ అని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ వ్యవస్థను పటిష్టంగా, సమర్థవంతంగా నిర్వహించడం ద్వారా గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయవచ్చని తెలిపారు. స్థానిక సంస్థలు గ్రామాల సమస్యలు, అభివృద్ధి అవసరాలను ప్రజలతో చర్చించి గ్రామసభలు, వార్డు సభల ఆమోదంతో కార్యక్రమాలు చేపడుతున్న విధంగానే జిల్లా ప్రజా పరిషత్ పరిపాలన కూడా ప్రజల భాగస్వామ్యంతో కొనసాగుతుందని స్పష్టం చేశారు.

### అభివృద్ధికి విస్తృత అవకాశాలు



నంద్యాల జిల్లాలో సమృద్ధిగా సహజ, మానవ వనరులు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. జిల్లా ప్రజా పరిషత్‌కు కూడా సముచితమైన ఆదాయ వనరులు సమకూరే అవకాశం ఉందన్నారు. అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ జిల్లా ప్రజా పరిషత్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకునేందుకు విస్తృత అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. నూతన జిల్లా ప్రజా పరిషత్‌కు ముఖ్య కార్యనిర్వహణ అధికారి, ఉప ముఖ్య కార్యనిర్వహణ అధికారులను త్వరలో నియమించే ప్రక్రియ కొనసాగుతోందని కలెక్టర్ తెలిపారు. అప్పటివరకు ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న అధికారులు తమ బాధ్యతలను కొనసాగిస్తారని చెప్పారు. ఉమ్మడి జిల్లా ప్రజా పరిషత్ నుంచి 45 మంది ఉద్యోగులను నూతన నంద్యాల జిల్లా ప్రజా పరిషత్‌కు కేటాయించినట్లు కలెక్టర్ వెల్లడించారు. ఇకపై వారు నంద్యాల జిల్లా పరిధిలోనే విధులు నిర్వహిస్తారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి సుధాకర్‌రెడ్డి, ఉప ముఖ్య కార్యనిర్వహణ అధికారి సుబ్బారెడ్డి, ఆర్డీఓ విశ్వనాథ్, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భద్రతలో పోలీసుల సేవలు ఆదర్శం

**పోలీసుల సేవలు సమాజానికి ఎంతో విలువైనవి**

**స్నేహపూర్వక పోలీసింగ్‌కు ప్రభుత్వం ప్రాధాన్యత**

**త్వరలో 2,050 ఎస్ఐ, కానిస్టేబుల్ పోస్టుల భర్తీ**

**పోలీసుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు**

**187 మంది శిక్షణ పూర్తి.. బాధ్యతలు చేపట్టనున్న కొత్త పోలీసు సిబ్బంది**




అనంతపురం, సెప్టెంబర్ 25: (మహి న్యూస్): శాంతిభద్రతలను కాపాడుతూ ప్రజలకు నిరంతరం రక్షణ కల్పిస్తున్న పోలీసుల సేవలు సమాజానికి ఎంతో ఆదర్శమని బీసీ సంక్షేమం, చేనేత--జౌళి శాఖ మంత్రి సవిత తెలిపారు. బుక్కరాయసముద్రం మండలం



జంతులూరులోని 14వ పోలీసు బెటాలియన్‌లో శుక్రవారం ఏపీఎస్‌పీ ఎస్‌సీటీపీ 2025--26 బ్యాచ్ శిక్షణ పూర్తి చేసిన సిబ్బంది ముగింపు కవాతు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి మంత్రి సవిత ముఖ్య అతిథిగా, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ పోలీసు ఉద్యోగం అత్యంత కష్టతరమైనదని, పగలు--రాత్రి, ఎండ--వాన అనే తేడా లేకుండా విధులు నిర్వర్తించడం పోలీసుల నిత్య జీవితంలో భాగమన్నారు. సమాజంలో శాంతిభద్రతలను కాపాడుతూ ప్రజలకు రక్షణ కల్పించడంతో పాటు కుటుంబ బాధ్యతలను సమన్వయం చేసుకోవడం సవాలుతో కూడుకున్నదని తెలిపారు. పోలీసులు స్నేహపూర్వక పోలీసింగ్‌ను సమర్థవంతంగా అమలు చేస్తూ పోలీసు స్టేషన్లకు వచ్చే ప్రజల సమస్యలను ఓర్పుగా విని, వాటి పరిష్కారానికి కృషి చేయడం అభినందనీయమన్నారు. సమాజం ప్రశాంతంగా నిద్రపోతుందంటే పోలీసు వ్యవస్థ అందిస్తున్న భద్రత కూడా అందుకు ఒక కారణమని పేర్కొన్నారు. ప్రజలకు కష్టం వచ్చినా, భయం కలిగినా, పండుగలు జరిగినా పోలీసుల సేవలను ఆశ్రయిస్తారని, పోలీసులపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని నిలబెట్టుకునేలా విధులు నిర్వహించాలన్నారు. ఇతర ఉద్యోగాలకు నిర్దిష్ట పని సమయం ఉన్నప్పటికీ పోలీసులు 24 గంటలూ విధి బాధ్యతల్లో ఉంటారని తెలిపారు. ప్రస్తుతం 187 మంది పోలీసు శిక్షణను విజయవంతంగా పూర్తి చేసి ముగింపు కవాతులో పాల్గొంటున్నారని, తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు గర్వించేలా బాధ్యతలు నిర్వర్తించాలని శిక్షణ పూర్తి చేసిన సిబ్బందికి సూచించారు.

### పోలీసుల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత

ప్రభుత్వం స్నేహపూర్వక పోలీసింగ్ విధానాన్ని ప్రోత్సహిస్తోందని మంత్రి తెలిపారు. 2026--27 బడ్జెట్‌లో పోలీసు శాఖకు రూ.9,165 కోట్ల నిధులు కేటాయించినట్లు చెప్పారు. శిక్షణలో ఉన్న కానిస్టేబుళ్లకు ఇచ్చే నెలవారీ భత్యాన్ని రూ.4,500 నుంచి రూ.12,000కు పెంచినట్లు తెలిపారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 6,100 పోలీసు కానిస్టేబుల్ పోస్టులను భర్తీ చేసినట్లు, త్వరలో మరో 2,050 ఎస్ఐ, కానిస్టేబుల్ పోస్టులను భర్తీ చేయనున్నట్లు తెలిపారు. కానిస్టేబుల్ నుంచి డీజీపీ స్థాయి అధికారి వరకు రూ.20 లక్షల నుంచి రూ.45 లక్షల వరకు బీమా రక్షణ కల్పిస్తున్నట్లు చెప్పారు. పోలీసులకు రావాల్సిన ప్రయాణ భత్యం, రోజువారీ భత్యం, వైద్య ఖర్చుల రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లిస్తున్నామని తెలిపారు. 70, 75 సంవత్సరాలు పూర్తి చేసిన రిటైర్డ్ ఉద్యోగులు, కుటుంబ పింఛనుదారులకు అదనపు పింఛను ప్రయోజనాన్ని పునరుద్ధరించినట్లు మంత్రి తెలిపారు. 14వ బెటాలియన్ అభివృద్ధికి సహకరిస్తున్న శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి సమక్షంలో కార్యక్రమం నిర్వహించడం ప్రత్యేకతను సంతరించుకుందని పేర్కొన్నారు.



### ప్రజలకు భరోసా కల్పించాలి

శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి మాట్లాడుతూ తొమ్మిది నెలల కఠినమైన శిక్షణను విజయవంతంగా పూర్తి చేసి ప్రజాసేవలోకి అడుగుపెడుతున్న శిక్షణార్థి పోలీసులకు అభినందనలు తెలిపారు. పోలీసు యూనిఫాం కేవలం ఉద్యోగానికి గుర్తింపు కాదని, బాధ్యత, క్రమశిక్షణ, ధైర్యం, ప్రజాసేవకు ప్రతీక అని పేర్కొన్నారు. యూనిఫాం ధరించిన ప్రతి ఒక్కరూ శాంతిభద్రతలను కాపాడటంతో పాటు ప్రజల్లో భద్రతా భావాన్ని కల్పించాల్సిన బాధ్యత కలిగి ఉంటారని తెలిపారు. శిక్షణలో నేర్చుకున్న శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, సమయపాలన, చట్టపరమైన అవగాహన, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే సామర్థ్యాన్ని విధుల్లో సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని సూచించారు. ప్రజల సమస్యలను ఓర్పుగా వినడం, బాధితులకు భరోసా కల్పించడం, మహిళలు, పిల్లలు, వృద్ధులు, బలహీన వర్గాలకు రక్షణ కల్పించడం పోలీసుల బాధ్యతలో భాగమన్నారు. మహిళలు, బాలలపై నేరాలు, సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, ట్రాఫిక్ సమస్యలు వంటి కొత్త సవాళ్లను ఎదుర్కొనేందుకు సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా నైపుణ్యాలను పెంచుకోవాలని సూచించారు. చట్టం ముందు అందరూ సమానమేనని, ఎలాంటి ఒత్తిళ్లు, ప్రలోభాలకు లోను కాకుండా రాజ్యాంగం, చట్టాలు, పోలీసు శాఖ నియమ నిబంధనలకు అనుగుణంగా విధులు



నిర్వర్తించాలని తెలిపారు. శిక్షణార్థుల విజయానికి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, శిక్షణ అధికారులు, సిబ్బంది చేసిన కృషిని ఎమ్మెల్యే అభినందించారు. విధి నిర్వహణలో మానవత్వం, నిజాయితీ, క్రమశిక్షణను పాటిస్తూ పోలీసు శాఖ గౌరవాన్ని పెంచేలా పనిచేయాలని సూచించారు. కార్యక్రమానికి ముందు ముఖ్య అతిథులు పోలీసుల గౌరవ వందనం స్వీకరించి కవాతును పరిశీలించారు. అనంతరం వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన పోలీసు సిబ్బందికి జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో అదనపు కమాండెంట్ కేశవరెడ్డి, డీఎస్పీ వెంకటశివారెడ్డి, శిక్షణ బాధ్యతలు నిర్వహిస్తున్న సహాయ కమాండెంట్ మహబూబ్ బాషా, శిక్షణ ఆర్ఐలు నాగేంద్ర, రాము, శిక్షణ ఆర్ఎస్ఐలు, ఇన్‌స్పెక్టర్లు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, శిక్షణార్థుల కుటుంబ సభ్యులు, అసోసియేషన్ అధ్యక్షుడు తలారి పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

# నాగసముద్రంలో ‘ఒక నెల-ఒక నియోజకవర్గం-నాలుగు సందర్శనలు’

**గ్రామంలోని రెవెన్యూ సమస్యలన్నింటినీ పరిష్కరించాలి**

**నాలుగు వారాల పాటు గ్రామంలోనే సమస్యల పరిష్కారంపై దృష్టి**

**తొలి రెండు వారాల్లో అర్జీల స్వీకరణ**

**మూడో వారంలో క్షేత్రస్థాయి పరిశీలన**

**నాలుగో వారంలో పరిష్కార మార్గం లేదా ఉత్తర్వుల అందజేత**

**45 అర్జీలను స్వీకరించిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**



అనంతపురం, సెప్టెంబర్ 25: (మహి న్యూస్): గుంతకల్లు మండలం నాగసముద్రం గ్రామంలో ‘ఒక నెల--ఒక నియోజకవర్గం--నాలుగు సందర్శనలు’ కార్యక్రమాన్ని శుక్రవారం



నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు ఛైర్మన్ వెంకటశివుడు యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్‌కు మొత్తం 45 అర్జీలు అందాయి.

### రెవెన్యూ సమస్యల పరిష్కారమే లక్ష్యం

జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ రెవెన్యూ సమస్యలు ఎక్కువగా ఉన్న నాగసముద్రం గ్రామాన్ని ఎంపిక చేసి క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలను పరిష్కరించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఇప్పటికే రాయదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని, దాని ద్వారా పెండింగ్‌లో ఉన్న అనేక సమస్యలు వెలుగులోకి వచ్చాయని తెలిపారు. తాగునీరు, మౌలిక వసతులు, అభివృద్ధి పనులకు సంబంధించి నిధుల లభ్యతను బట్టి సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి అధికారులు మాత్రమే కాకుండా ప్రజల సహకారం కూడా ఎంతో అవసరమన్నారు. అందుకే



కార్యక్రమాన్ని కార్యాలయాలకు పరిమితం చేయకుండా గ్రామసభ రూపంలో నేరుగా గ్రామంలోనే నిర్వహిస్తున్నామని తెలిపారు. నాలుగు వారాల పాటు వరుసగా నాగసముద్రం గ్రామానికి అధికారులు వస్తారని చెప్పారు. మొదటి, రెండో వారాల్లో అర్జీలను స్వీకరించి వాటిని సమగ్రంగా నమోదు చేస్తారని తెలిపారు. భూములకు సంబంధించి క్షేత్రస్థాయి పరిశీలన అవసరమైన అంశాలను రెండో, మూడో వారాల్లో సర్వేయర్, గ్రామ రెవెన్యూ అధికారి, తహసీల్దార్‌లతో కూడిన బృందం పరిశీలిస్తుందని వివరించారు. నాలుగో వారంలో పరిశీలించిన అంశాలపై నిర్ణయం తీసుకుని పరిష్కార మార్గాన్ని లేదా సంబంధిత ఉత్తర్వులను అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. ఇరువర్గాల మధ్య కోర్టు పరిధిలో ఉన్న పౌర వివాదాలను నేరుగా పరిష్కరించడం సాధ్యం కాదని స్పష్టం చేశారు. మిగిలిన సమస్యలను గ్రామసభలో పారదర్శకంగా అందరి సమక్షంలో చర్చించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు తమ వద్ద ఉన్న రెవెన్యూ సమస్యలను మొదటి రెండు వారాల్లోనే అధికారులకు తెలియజేయాలని, అర్జీలు సమర్పించిన వారు తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని సూచించారు. అర్జీలపై తీసుకున్న చర్యల వివరాలను మూడో లేదా నాలుగో వారంలో అధికారులు ప్రజలకు తెలియజేస్తారని చెప్పారు.

### రైతుల సమస్యలను గ్రామంలోనే పరిష్కరించాలి

గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ రైతులు ఎన్నో సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అన్నదమ్ముల మధ్య భూ పంపకాలు, భూముల సరిహద్దు సమస్యలు, ఇతర రెవెన్యూ సమస్యల కోసం రైతులు కలెక్టరేట్, తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం



లేకుండా గ్రామంలోనే సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. దాదాపు 16 వేల ఎకరాల భూమి కలిగిన నాగసముద్రం గ్రామంలో రైతులకు ఉన్న అనేక భూ సమస్యలను పరిష్కరించేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. నాలుగు వారాల పాటు కార్యక్రమం కొనసాగుతుందని, తొలి రెండు వారాల్లో రైతులు తమ సమస్యలను అర్జీల రూపంలో అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. మూడో వారంలో పరిష్కరించగల సమస్యలకు అవసరమైన అనుమతులు, స్పష్టత ఇవ్వడంతో పాటు నాలుగో వారానికల్లా మిగిలిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతుల సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు గ్రామానికి వచ్చారని, రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు ఆర్డీవో శ్రీనివాస్, డివిజనల్ అభివృద్ధి అధికారి జి.ఎన్.ఎస్.రెడ్డి, ఇన్‌చార్జి తహసీల్దార్ పుణ్యవతి, ఎంపీడీవో దేవదాసు, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్‌మిషన్ టవర్ల పరిహారం సమస్యపై కలెక్టర్ సమీక్ష

**క్షేత్రస్థాయి పరిశీలన తర్వాత పరిహారం రేట్లపై నిర్ణయం**

**220 కేవీ విద్యుత్ లైన్ పనులపై సమీక్ష**

**దోనముక్కల పరిధిలో 12 టవర్ల నిర్మాణం పెండింగ్**

**మూడు రోజుల్లో క్షేత్రస్థాయి నివేదిక ఇవ్వాలని అధికారులకు ఆదేశం**



అనంతపురం, సెప్టెంబర్ 25: (మహి న్యూస్): గుంతకల్లు నియోజకవర్గ కేంద్రంలోని ఆర్డీఓ కార్యాలయంలో వజ్రకరూరు నుంచి దోనముక్కల వరకు నిర్మిస్తున్న 220 కేవీ విద్యుత్ ప్రసార లైన్‌కు సంబంధించిన టవర్ల ఏర్పాటులో నష్టపరిహారం సమస్యపై జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏసీఎంఈ ఉర్జా వన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ విద్యుత్ లైన్ పనుల్లో దోనముక్కల పరిధిలో 12 టవర్ల నిర్మాణం పెండింగ్‌లో ఉంది. ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే అధిక నష్టపరిహారం ఇవ్వాలని స్థానిక రైతులు కోరుతున్న నేపథ్యంలో రైతులు, కంపెనీ ప్రతినిధులు, అధికారులతో కలెక్టర్ వివరంగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగానే పరిహారం నిర్ణయించాల్సి ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించి పరిహారంలో కొంత మేర మార్పులు చేసే అవకాశాలను పరిశీలిస్తామని తెలిపారు. టవర్ల నిర్మాణానికి ఎంపిక చేసిన భూములు నివాస ప్రాంతాల వెలుపల ఉన్నాయా, జాతీయ రహదారి పక్కన ఉన్నాయా, పంటలకు ఏమైనా నష్టం వాటిల్లుతోందా వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం అందే నివేదిక ఆధారంగానే తుది పరిహారం రేట్లను నిర్ణయిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. మూడు రోజుల్లోగా సమగ్ర క్షేత్రస్థాయి నివేదికను అందించాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో గుంతకల్లు ఆర్డీఓ ఏబీవీఎస్‌బీ శ్రీనివాస్, ఇన్‌చార్జి తహసీల్దార్ పుణ్యవతి, వ్యవసాయ శాఖ అధికారి, సబ్‌రిజిస్ట్రార్, కంపెనీ ప్రతినిధులు, సంబంధిత రైతులు పాల్గొన్నారు.



మహి న్యూస్
RNI : APTEL/25/A0108
www.mahinewsindia.com
epaper: https://epaper.mahinewsindia.com
తెలుగు దినపత్రిక
ఉమ్మడి గుంటూరు జిల్లా
శనివారం - 26 - సెప్టెంబర్ - 2026

# పల్నాడు జిల్లా ప్రజా పరిషత్‌కు ప్రత్యేక అధికారిగా కలెక్టర్ కృతిక శుక్ల

**నూతన పల్నాడు జిల్లా ప్రజా పరిషత్ ఏర్పాటు**

**ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ కృతిక శుక్ల**

**జెడ్పీ నిధులతో జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం**

**అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజా పరిషత్ నిధులను సమర్థవంతంగా వినియోగిస్తాం**



పల్నాడు, సెప్టెంబర్ 25: (మహి న్యూస్): జిల్లా ప్రజా పరిషత్ నిధులను సమర్థవంతంగా వినియోగించి పల్నాడు జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తామని జిల్లా కలెక్టర్, జిల్లా ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారి కృతిక శుక్ల తెలిపారు. నూతన జిల్లాల ఏర్పాటులో భాగంగా పల్నాడు జిల్లాకు జిల్లా ప్రజా పరిషత్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఇందులో భాగంగా శుక్రవారం నూతన పల్నాడు జిల్లా ప్రజా పరిషత్ అధికారికంగా ఏర్పాటైంది. జిల్లా ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్ కృతిక శుక్లను ప్రభుత్వం నియమించింది. ప్రభుత్వ ఉత్తర్వులు వెలువడిన అనంతరం స్థానిక మండల అభివృద్ధి అధికారి కార్యాలయం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లా ప్రజా పరిషత్





కార్యాలయంలో కలెక్టర్ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు జిల్లా ప్రజా పరిషత్ నిధులను ప్రణాళికాబద్ధంగా వినియోగించి అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తామని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే అరవిందబాబు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన కలెక్టర్

**ఈవీఎంల భద్రతపై ప్రత్యేక దృష్టి**

**సీసీ కెమెరాలు, తాళాలు, సీల్స్ పరిశీలన**

**ఎన్నికల సంఘం మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలి**

**గోడౌన్ పరిసరాల్లో నిరంతర పర్యవేక్షణ**

**రికార్డులను ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వహించాలి**



గుంటూరు, సెప్టెంబర్ 25: (మహి న్యూస్): జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ సి.యం. సాయికాంత్ వర్మ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఈవీఎంలను భద్రపరిచిన గదుల వద్ద ఉన్న భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. గోడౌన్‌లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరు, గదుల తాళాలు, సీల్స్‌ను పరిశీలించి అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. ఈవీఎంల భద్రత విషయంలో ఎన్నికల సంఘం మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గోడౌన్ పరిసరాల్లో నిరంతరం పర్యవేక్షణ ఉండేలా చర్యలు చేపట్టాలని, భద్రతా ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని సూచించారు. ఈవీఎంల భద్రతకు సంబంధించిన రికార్డులను ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.ఎస్.కె. ఖాజావలి, గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ జె.వి.ఎస్.ఆర్.కె. ప్రసాద్, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి లోచర్ల రమేష్, తహసీల్దార్ కిరణ్ కుమార్, రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎన్. ఓంకార్, డా.టి.సేవ కుమార్, వై.పిచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అక్టోబర్ 7 వరకు అంగన్‌వాడీ ఉత్సవాలు

**సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా జిల్లావ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలు**

**ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో మూడు రోజుల పాటు ఉత్సవాలు**

**తల్లులు, చిన్నారుల భాగస్వామ్యంతో అవగాహన కార్యక్రమాలు**

**పోషకాహారం, మాతా శిశు ఆరోగ్యం, టీకాలపై అవగాహన**

**అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలకు ప్రజల సమక్షంలో అభినందనలు**

**శాఖల సమన్వయంతో ప్రజా భాగస్వామ్య కార్యక్రమాలు**



గుంటూరు, సెప్టెంబర్ 25: (మహి న్యూస్): సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా జిల్లాలోని ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో సెప్టెంబర్ 25 నుంచి అక్టోబర్ 7వ తేదీ వరకు అంగన్‌వాడీ ఉత్సవాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాలను మహిళా, శిశు సంక్షేమ శాఖతో పాటు మున్సిపల్ పరిపాలన, డీఆర్‌డీఏ, మెప్మా, వ్యవసాయ, పశు సంవర్ధక శాఖల సమన్వయంతో నిర్వహించాలని సూచించారు. ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో మూడు రోజుల పాటు ఉత్సవాలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం సంబంధిత శాఖల అధికారులతో టెలిఫోన్ సమావేశం నిర్వహించి కార్యక్రమాల ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు. ఉత్సవాల్లో తల్లులు, చిన్నారులను భాగస్వామ్యం చేస్తూ పండుగ వాతావరణంలో వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు, ఆశా కార్యకర్తలు అందిస్తున్న సేవలను గుర్తిస్తూ ప్రజల సమక్షంలో వారిని అభినందించాలని, కొంతమంది లబ్ధిదారులైన తల్లులను సన్మానించాలని తెలిపారు. పోషకాహారం, మాతా శిశు ఆరోగ్యం, టీకాలు, శిశు అభివృద్ధి, చిన్నారుల సంరక్షణ, మహిళా సంక్షేమానికి సంబంధించిన ప్రభుత్వ పథకాలు, సేవలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. చిన్నారుల్లో పోషకాహారంపై అవగాహన పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం అందించిన తెలుగు కామిక్ పుస్తకాలను వినియోగించి కథల రూపంలో కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. చిన్నారులకు ఆటలు, చిత్రలేఖనం, పాటలు, కథలు, పద్యాలు, చిన్నచిన్న సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించి వారిని ఉత్సాహంగా కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయాలని తెలిపారు. జిల్లాలోని అన్ని శాఖల అధికారులు గ్రామస్థాయిలో నిర్వహించే అంగన్‌వాడీ ఉత్సవాల్లో భాగస్వామ్యం కావాలని కలెక్టర్ సూచించారు. సంబంధిత శాఖల సమన్వయంతో అవగాహన, ప్రజా భాగస్వామ్య కార్యక్రమాలు నిర్వహించి, వాటికి సంబంధించిన నివేదికలను సమర్పించాలని ఆదేశించారు.

# ఔషధ మొక్కలపై ఫార్మసీ విద్యార్థులకు అవగాహన వాగ్దేవి కాలేజ్ ఆఫ్ ఫార్మసీ



గురజాల సెప్టెంబర్ 25 ( మహి న్యూస్ ): గురజాలలోని వాగ్దేవి కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో ఫార్మసీ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులందరికీ ఔషధ మొక్కలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు వివిధ రకాల ఔషధ మొక్కల ప్రాధాన్యత, వాటిలో ఉండే ఔషధ గుణాలు, ఆరోగ్య పరిరక్షణలో వాటి ఉపయోగాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు తులసి, వేప, అశ్వగంధ, కలబంద, పసుపు, పుదీనా, అల్లం తదితర ఔషధ మొక్కల గురించి వివరించారు. ఆయా మొక్కలను ఎలా గుర్తించాలి, వాటి ఔషధ విలువలు ఏమిటి, సంప్రదాయ వైద్యంలో వాటిని ఏ విధంగా ఉపయోగిస్తున్నారు అనే అంశాలను వివరించారు. అలాగే ఔషధ మొక్కల పెంపకం, సంరక్షణ, పర్యావరణ పరిరక్షణలో వాటి పాత్రపై కూడా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఫార్మసీ విద్యార్థులకు ఔషధ మొక్కలపై అవగాహన ఎంతో అవసరమని కార్యక్రమ నిర్వాహకులు తెలిపారు. ప్రస్తుతం ఔషధ పరిశ్రమలో సహజ వనరుల ఆధారిత ఔషధాలపై పరిశోధనలు కొనసాగుతున్న నేపథ్యంలో మొక్కల ఔషధ గుణాలపై విద్యార్థులు శాస్త్రీయ దృక్పథంతో అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వివిధ ఔషధ మొక్కలను పరిశీలించారు. మొక్కల ఉపయోగాలు, ఔషధ తయారీలో వాటి ప్రాధాన్యతకు సంబంధించిన వివరాలను ఆసక్తిగా తెలుసుకున్నారు. విద్యార్థుల్లో ప్రకృతి పట్ల బాధ్యత, ఔషధ మొక్కల సంరక్షణపై చైతన్యం కల్పించడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, ఫార్మసీ విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు ప్రాక్టికల్‌గాఉపయోగపడే విధంగా ఇటువంటి అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

# కేసానుపల్లి వద్ద జాతీయ రహదారి రెండో దశ విస్తరణ పనులకు భూమిపూజ

- రూ.787 కోట్ల అంచనా వ్యయంతో 38 కిలోమీటర్ల మేర నాలుగు వరుసల రహదారి
- రెండేళ్లలో నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యం
- భూసేకరణకు రూ.387 కోట్ల వ్యయం
- నరసరావుపేటలో ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం
- ప్రమాదాలు తగ్గడంతో పాటు ప్రాంతాల అభివృద్ధికి దోహదం
- రైతుల భూసేకరణ సమస్యలను పరిష్కరిస్తామని ప్రజాప్రతినిధుల హామీ



నరసరావుపేట, సెప్టెంబర్ 25: (మహి న్యూస్): నరసరావుపేట మండలం కేసానుపల్లి వద్ద జరుగుతున్న జాతీయ రహదారి రెండో



దశ నాలుగు వరుసల విస్తరణ పనులకు శుక్రవారం భూమిపూజ నిర్వహించారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్, నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల, సంయుక్త కలెక్టర్ సంజన శ్రీహర్ష, జాతీయ రహదారుల అధికారులు కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ కేసానుపల్లి వద్ద 167ఏ జాతీయ రహదారి నిర్మాణానికి ప్రధానమంత్రి ఇప్పటికే శంకుస్థాపన చేశారని, ప్రస్తుతం పనులకు భూమిపూజ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రానున్న రెండేళ్లలో రహదారి నిర్మాణాన్ని పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. భూసేకరణ కోసం రూ.387 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. భూములకు సంబంధించి రైతులకు ఏవైనా సమస్యలు ఉంటే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని, వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. జాతీయ రహదారుల నిర్మాణంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. చిలకలూరుపేట నుంచి బాపట్ల వరకు మొదటి దశలో రహదారి నిర్మాణం పూర్తయిందని, నకరికల్లు వరకు పనులు పూర్తయితే బాపట్ల జిల్లా సూర్యలంక ప్రాంతాల్లో పర్యాటక అభివృద్ధికి కూడా అవకాశం ఏర్పడుతుందని తెలిపారు. నరసరావుపేటలో ట్రాఫిక్ సమస్య తగ్గడంతో పాటు బైపాస్ ద్వారా వాహనాలు సులభంగా రాకపోకలు సాగించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ప్రమాదాలు కూడా తగ్గుతాయని పేర్కొన్నారు. నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ నకరికల్లు నుంచి చిలకలూరిపేట వరకు నిర్మిస్తున్న ఈ జాతీయ రహదారి హైదరాబాద్ నుంచి చీరాల వరకు అనుసంధానం కల్పించడంతో పాటు నాలుగు జిల్లాలను కలుపుతుందని తెలిపారు. చిలకలూరుపేట నుంచి బాపట్ల వరకు మొదటి దశ రహదారి పూర్తయిందన్నారు. రహదారి మార్గాన్ని మార్చాలని రైతులు కోరినప్పటికీ, ఇప్పటికే సుమారు మూడేళ్లు గడిచినందున మార్గం మార్చడం సాధ్యం కాదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసిందన్నారు. ఈ విషయాన్ని అర్థం చేసుకున్న రైతులకు కృతజ్ఞతలు తెలిపారు. భూసేకరణలో భాగంగా రూ.240 కోట్లలో రూ.120 కోట్లు రైతుల ఖాతాల్లో జమయ్యాయని, మిగిలిన రూ.120 కోట్లు కూడా అవార్డులు స్వీకరించేందుకు రైతులు ముందుకు వస్తే వారి ఖాతాల్లో జమ అవుతాయని తెలిపారు. భూములు ఇచ్చిన రైతులు కూడా అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. నకరికల్లు--చిలకలూరుపేట మధ్య 38 కిలోమీటర్ల మార్గంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రమాదాలను తగ్గించేందుకు జాతీయ రహదారి నిర్మాణం అవసరమని పేర్కొన్నారు. రైతులు మిర్చి, ఇతర పంటలను గుంటూరుకు తరలించేందుకు ఈ రహదారి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ చిలకలూరుపేట నుంచి నకరికల్లు వరకు సుమారు 38 కిలోమీటర్ల మేర జాతీయ రహదారి నిర్మాణానికి పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. జాతీయ రహదారి నిర్మాణానికి రూ.787 కోట్ల నిధులు మంజూరయ్యాయని, నిర్మాణ పనులకు రూ.387 కోట్లు కేటాయించనున్నట్లు తెలిపారు. రైతులు భూములు అందించి చేస్తున్న



సహకారాన్ని అభినందించారు. రహదారి నిర్మాణం పూర్తయితే బైపాస్ చుట్టుపక్కల గ్రామాలు, వ్యవసాయ ప్రాంతాలు మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. చిలకలూరుపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ సుమారు రూ.787 కోట్లతో కేసానుపల్లి వద్ద 167ఏ మార్గం పూర్తయితే చీరాల, బాపట్ల, చిలకలూరుపేట ప్రాంతాల మధ్య రాకపోకలు మరింత సౌకర్యవంతంగా మారతాయని తెలిపారు. పర్యాటక రంగం అభివృద్ధి చెందడంతో పాటు భూముల విలువలు పెరిగే అవకాశం ఉందన్నారు. భూసేకరణలో రైతులకు అనుకూలమైన ధరలు నిర్ణయించాలని కోరారు. భూమిని ఒకసారి కోల్పోతే తిరిగి కొనుగోలు చేయడం రైతులకు కష్టమవుతుందని, అందువల్ల రైతులకు న్యాయం జరిగేలా పరిహారం నిర్ణయించాలని కోరారు. గతంలో ఎకరాకు రూ.1.60 కోట్లు ఇస్తామని చెప్పి ప్రస్తుతం సుమారు రూ.1.18 కోట్లకు తగ్గించినట్లు రైతులు చెబుతున్నారని, మార్కెట్ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని రైతులకు అనుకూలమైన ధర నిర్ణయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో బాలకృష్ణ, రహదారులు--భవనాల శాఖ, రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులు, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నులిపురుగుల నిర్మూలనకు అల్బెండజోల్ మాత్రలు

**జిల్లా వ్యాప్తంగా జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం ప్రారంభం**

**శంకరభారతీపురం ఉన్నత పాఠశాలలో కార్యక్రమాన్ని ప్రారంభించిన కలెక్టర్ కృతిక శుక్ల**

**1 నుంచి 19 ఏళ్ల బాలబాలికలకు ఉచితంగా 400 మిల్లీగ్రాముల మాత్రలు**

**ప్రతి ఆరు నెలలకు ఒకసారి అల్బెండజోల్ తీసుకోవాలి**

**అక్టోబర్ 5న మాత్రలు తీసుకోని వారికి ప్రత్యేక కార్యక్రమం**

**వ్యక్తిగత పరిశుభ్రతపై ఎమ్మెల్యే అరవిందబాబు సూచనలు**

సెప్టెంబర్ 25: (మహి న్యూస్): జిల్లా వ్యాప్తంగా జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం శుక్రవారం ప్రారంభమైంది. నరసరావుపేటలోని శంకరభారతీపురం ఉన్నత పాఠశాలలో జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల, నరసరావుపేట ఎమ్మెల్యే అరవిందబాబుతో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు





అల్బెండజోల్ మాత్రలను అందించి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ కృతిక శుక్ల మాట్లాడుతూ 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల బాలబాలికలందరికీ ప్రభుత్వ ఆధ్వర్యంలో



ఉచితంగా 400 మిల్లీగ్రాముల అల్బెండజోల్ మాత్రలను అందిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం అనంతరం మాత్రలను అందించేలా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. నులిపురుగుల కారణంగా రక్తహీనత, పోషకాహార లోపం, ఆకలి మందగించడం, నీరసం, ఆందోళన, కడుపునొప్పి, వికారం, వాంతులు, విరేచనాలు, బరువు తగ్గడం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని కలెక్టర్ వివరించారు. వీటి నివారణకు ప్రతి ఆరు నెలలకు ఒకసారి అల్బెండజోల్ మాత్ర తీసుకోవాలని సూచించారు. అల్బెండజోల్ మాత్రల వినియోగంతో రక్తహీనతను నివారించడంతో పాటు పోషకాల గ్రహణశక్తి మెరుగుపడుతుందని, విద్యార్థుల్లో చదువుపై ఏకాగ్రత, నేర్చుకునే సామర్థ్యం పెరుగుతుందని తెలిపారు. జిల్లాలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా 1 నుంచి 2 సంవత్సరాల వయస్సు గల బాలబాలికలకు అర మాత్ర, 2 నుంచి 5 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ఒక పూర్తి మాత్ర అందజేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో 6 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల విద్యార్థులకు మాత్రలు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. సాంకేతిక, వృత్తి విద్య, నర్సింగ్ విద్యార్థులకు కూడా మాత్రలు అందజేస్తున్నట్లు తెలిపారు. నరసరావుపేట ఎమ్మెల్యే అరవిందబాబు మాట్లాడుతూ నులిపురుగుల బారిన పడకుండా ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని సూచించారు. గోళ్లను చిన్నవిగా, శుభ్రంగా ఉంచుకోవాలని, శుభ్రమైన మంచినీటిని తాగాలని, ఆహారాన్ని ఎప్పుడూ కప్పి ఉంచాలని తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మల విసర్జన చేయకుండా ఉండాలని, బయటకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా చెప్పులు ధరించాలని సూచించారు. ఆహారం తినడానికి ముందు, తిన్న తర్వాత, మల విసర్జన అనంతరం చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలని చెప్పారు.

## అక్టోబర్ 5న ప్రత్యేక కార్యక్రమం

సెప్టెంబర్ 25న నిర్వహించిన కార్యక్రమంలో అల్బెండజోల్ మాత్రలు తీసుకోలేకపోయిన పిల్లలకు అక్టోబర్ 5న ప్రత్యేకంగా మాప్-అప్ కార్యక్రమం నిర్వహించి మాత్రలు అందజేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణలో విద్యార్థుల పాత్ర కీలకం

**చిన్ననాటి నుంచే పర్యావరణహిత అలవాట్లు అలవరచుకోవాలి**

**ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి వ్యర్థాలను వేరు చేయాలి**

**నీరు, విద్యుత్ పొదుపుగా వినియోగించాలి**

**మొక్కలు నాటి వాటి సంరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలి**

**"నేను మారుతాను.. కుటుంబాన్ని మారుస్తాను.. సమాజాన్ని మారుస్తాను" అనే స్ఫూర్తితో ముందుకు సాగాలి**

**పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి సమిష్టి బాధ్యత**

గుంటూరు, సెప్టెంబర్ 25: (మహి న్యూస్): పర్యావరణ పరిరక్షణలో విద్యార్థుల పాత్ర ఎంతో కీలకమని పర్యావరణ ఇంజనీర్ ఎం.డి. నజీనా బేగం తెలిపారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి గుంటూరు ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో నియో విజన్ ఉన్నత పాఠశాలలో "పర్యావరణ పరిరక్షణలో విద్యార్థుల పాత్ర" అనే అంశంపై శుక్రవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రత, పర్యావరణహిత జీవన విధానాలు, ప్రకృతి వనరుల సంరక్షణ వంటి అంశాలపై పరస్పర చర్చ నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా






పాల్గొని పర్యావరణానికి సంబంధించిన వివిధ అంశాలపై ప్రశ్నలు అడిగి, తమ అభిప్రాయాలను వెల్లడించారు. నజీనా బేగం మాట్లాడుతూ చిన్న వయస్సు నుంచే పర్యావరణహిత అలవాట్లను అలవరచుకోవడం ద్వారా భవిష్యత్ తరాలకు పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన, పచ్చని వాతావరణాన్ని అందించవచ్చని తెలిపారు. ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. వ్యర్థాలు ఉత్పత్తి అయ్యే ప్రదేశంలోనే వాటిని వేరు చేయాలని, వివిధ రకాల వ్యర్థాల కోసం నాలుగు చెత్త బుట్టలను ఏర్పాటు చేసి సంబంధిత బుట్టల్లో సక్రమంగా వేయాలని వివరించారు. విద్యార్థులు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, తడి--పొడి వ్యర్థాలను వేరు చేయడం, వ్యర్థాలను సరైన విధంగా పారవేయడం, నీరు, విద్యుత్‌ను పొదుపుగా వినియోగించడం, మొక్కలు నాటి సంరక్షించడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం వంటి చర్యలను దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు తమ కుటుంబ సభ్యులు, స్నేహితులు, పరిసర ప్రజలకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. "నేను మారుతాను.. కుటుంబాన్ని మారుస్తాను.. సమాజాన్ని మారుస్తాను" అనే స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణ ఒక్క ప్రభుత్వ శాఖ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి సమిష్టి బాధ్యత అని నజీనా బేగం పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వి.అంజిరెడ్డి, వ్యాయామ విద్యా సంచాలకుడు బాలకృష్ణ, పర్యావరణ విద్యా సమన్వయకర్త డి.తిరుపతిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



RNI : APTEL/25/A0108
www.mahinewsindia.com
మహి న్యూస్
తెలుగు దినపత్రిక
epaper: https://epaper.mahinewsindia.com


## అనంత పద్మనాభవ్రతం సందర్భంగా శాస్త్రోక్తంగా చక్రస్నానం



తిరుమల , సెప్టెంబర్ 25, మహి న్యూస్ : తిరుమలలో అనంత పద్మనాభవ్రతం సందర్భంగా శుక్రవారం ఉదయం శ్రీవారి పుష్కరిణిలో శాస్త్రోక్తంగా చక్రస్నానం నిర్వహించారు. అనంత పద్మనాభ వ్రతాన్ని ప్రతి ఏటా తిరుమలలో భాద్రపద శుక్ల చతుర్దశి నాడు



నిర్వహిస్తారు. ఈ సందర్భంగా శ్రీవారి ఆలయంలో ఉదయం పూజలు చేసిన తరువాత శ్రీ సుదర్శన చక్రత్తాళ్వారును ఆలయం నుండి ఊరేగింపుగా తీసుకెళ్లి శ్రీ వరాహస్వామి ఆలయం చెంత ఉన్న స్వామి పుష్కరిణిలో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంతో విశేషంగా అభిషేకం చేపట్టారు. అనంతరం చక్రస్నానం నిర్వహించారు. శ్రీ మహావిష్ణువు అనంతకోటి రూపాలలో



కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీవేంకటేశ్వరస్వామి వారికి ఎంత ప్రాశస్త్యం ఉందో అదేవిధంగా శయన మూర్తిగా శ్రీ అనంత పద్మనాభస్వామికి అంతే వైశిష్ట్యం ఉంది. ప్రతి ఏటా ఈ పర్వదినాన దేశవ్యాప్తంగా ఉన్న 108 శ్రీ వైష్ణవ దివ్యక్షేత్రాలలో అనంత పద్మనాభ వ్రతం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. తిరుమల 108 శ్రీ వైష్ణవ దివ్య దేశాలలో ప్రధానమైనది కావడంతో అనంత పద్మనాభ వ్రతాన్ని అర్చకులు ఆగమోక్తంగా నిర్వహించారు. తిరుమలలో శ్రీవారి బ్రహ్మోత్సవాలలో చివరి రోజున, వైకుంఠ ద్వాదశి, రథసప్తమి, అనంత పద్మనాభవ్రతం పర్వదినాలలో మాత్రమే చక్రస్నానం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో శాస్త్రోక్తంగా పవిత్ర సమర్పణ



తిరుచానూరు, సెప్టెంబర్ 25, మహి న్యూస్ తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో జరుగుతున్న పవిత్రోత్సవాల్లో భాగంగా రెండో రోజైన శుక్రవారం శాస్త్రోక్తంగా పవిత్ర సమర్పణ కార్యక్రమం వైభవంగా



జరిగింది. ఉదయం సుప్రభాత సేవతో అమ్మవారిని మేల్కొలిపి సహస్రనామార్చన, నిత్యార్చన నిర్వహించారు. అనంతరం ఉదయం 11.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పవిత్ర సమర్పణ చేపట్టారు. ఈ



సందర్భంగా అమ్మవారి మూలమూర్తి, ఉత్సవమూర్తులు, ఉప ఆలయాలు, పరివార దేవతలు, విమాన ప్రాకారం, ధ్వజస్తంభానికి పవిత్రాలను సమర్పించారు. సాయంత్రం యాగశాలలో వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ జేఈవో డా. ఎ. శరత్, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, ఆలయ డెప్యూటీ ఈవో హరింద్రనాథ్, ఏఈవో దేవరాజులు, ఏవీఎస్వో శ్రీహరిరావు, సూపరింటెండెంట్లు సురేష్, రమేష్,ముని చెంగల్ రాయలు టెంపుల్ ఇన్స్పెక్టర్లు చలపతి, లక్ష్మీకాంతం, మునస్వామి ఇతర అధికారులు, అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## తిరుపతి జిల్లాలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం



తిరుపతి, సెప్టెంబర్ 25, 2026 (మహి న్యూస్): ఎమ్.ఆర్. పల్లిలోని ఈఎమ్ఆర్ జెడ్పీ హైస్కూల్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆల్బెండజోల్ 400 మి.గ్రా. మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 1 నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలు, విద్యార్థుల ఆరోగ్య శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఏటా రెండుసార్లు ఉచితంగా ఆల్బెండజోల్ మాత్రలను అందజేస్తోందన్నారు.



విద్యార్థులందరూ తప్పనిసరిగా ఈ మాత్రలను వేసుకోవాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి. బాలకృష్ణ నాయక్ మాట్లాడుతూ.. నులిపురుగుల ఇన్ఫెక్షన్ వల్ల పిల్లలలో రక్తహీనత, పోషకాహార లోపం, బలహీనత, ఎదుగుదల లోపాలు ఏర్పడి పాఠశాల హాజరుపై ప్రతికూల ప్రభావం పడుతుందన్నారు. దీనిని నివారించేందుకు ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలతో పాటు అంగన్వాడీ కేంద్రాల్లోని పిల్లలందరికీ ఈ మాత్రలు వేస్తున్నట్లు తెలిపారు. ఈ విడతలో తిరుపతి జిల్లా వ్యాప్తంగా సుమారు 5,04,058 మంది పిల్లలకు లబ్ధి చేకూర్చేలా ప్రణాళిక రూపొందించామని అధికారులు వెల్లడించారు. ఈ రోజు మాత్రలు తీసుకోలేకపోయిన లేదా గైర్హాజరైన పిల్లల కోసం అక్టోబర్ 5, 2026 (05.10.2026)న మాప్-అప్ డే నిర్వహించి ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేస్తామని తెలిపారు. "ఆరోగ్యవంతమైన బాల్యం - నులిపురుగుల రహిత బాల్యం" లక్ష్యంతో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి కుమార్, రాష్ట్ర పర్యవేక్షణ అధికారి డాక్టర్ నిర్మల్ అలెగ్జాండర్, ఆర్ఐఓ గోపాల్ రెడ్డి, జిల్లా ఆర్‌బీఎస్‌కే ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ రెడ్డి ప్రసాద్, ఎమ్ఈఓ బాలాజీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరినాథ్ రెడ్డితో పాటు పలు శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈ నెల 28, 29 తేదీల్లో చిత్తూరు జిల్లాలో బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్, సభ్యుల పర్యటన

### - కలెక్టర్ సుమిత్ కుమార్



చిత్తూరు, సెప్టెంబర్ 25 (మహి న్యూస్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (ఏపీఎస్సీపీసీఆర్)చైర్‌పర్సన్ వెటుకూరి ఏ.వి.ఎస్. సూర్య నారాయణ రాజు, సభ్యురాలు కె.జి.వి. పద్మలత ఈ నెల 28, 29 తేదీలలో చిత్తూరు జిల్లాలో పర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పర్యటనలో భాగంగా ఈ నెల 28న మధ్యాహ్నం చిత్తూరు చేరుకున్న అనంతరం స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో సమావేశమవుతారు. అనంతరం గిరిజన సంక్షేమ వసతి గృహాలు, ఐసీడీఎస్ కేంద్రాలు, కేజీబీవీలు, బాలల సంరక్షణ సంస్థలు (సీసీఐలు), ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాలను సందర్శించి పిల్లలకు అందుతున్న సేవలు, మౌలిక వసతులు, రక్షణ చర్యలను పరిశీలిస్తారు. మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్న తర్వాత చిత్తూరులోనే రాత్రి బస చేస్తారు. ఈ నెల 29న ఉదయం చిత్తూరు కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి అధికారులతో శాఖలవారీగా సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. మహిళా అభ్యుదయ, శిశు సంక్షేమ శాఖ పరిధిలోని ఐసీడీఎస్, మిషన్ శక్తి, మిషన్ వాత్సల్య, బాలసదనాలు, వన్ స్టాప్ సెంటర్, శక్తి నివాస్, బేటీ బచావో--బేటీ పడావో, పోషకాహార లోపం, బాల్య వివాహాల నిరోధం వంటి అంశాలపై సమీక్షిస్తారు. అలాగే జువైనల్ జస్టిస్ చట్టం--2015 అమలు, బాలల పరిహారం, పునరావాసం, ఆహార భద్రత, బాలల ఆరోగ్య సేవలు, పీసీపీఎన్‌డీటీ చట్టం అమలు, ఆర్టీఈ చట్టం కింద ప్రవేశాలు, పాఠశాలల మౌలిక వసతులు, ప్రైవేటు పాఠశాలల్లో 25 శాతం కోటా అమలు, పాఠశాల బస్సుల భద్రత, ఫిట్‌నెస్, పర్మిట్లు, ఇన్సూరెన్స్, కేజీబీవీల పనితీరును పరిశీలిస్తారు. సాంఘిక, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖల ద్వారా అందుతున్న సేవలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, గ్రామ/వార్డు స్థాయి బాల్య వివాహాల నిరోధక కమిటీల పనితీరు, బాలల హక్కులపై అవగాహన, ఆధార్ నమోదు, బయోమెట్రిక్ వివరాల నవీకరణపై సమీక్ష జరుపుతారు. పోలీసు శాఖ పరిధిలో పోక్సో, జువైనల్ జస్టిస్, బిఎన్ఎస్ చట్టాల అమలు, రవాణా శాఖ ఆధ్వర్యంలో విద్యార్థుల వాహన భద్రత, సురక్షిత తాగునీటి సరఫరా, గ్రామ/వార్డు స్థాయి బాలల సంక్షేమ కమిటీల పనితీరును కూడా పరిశీలిస్తారు. కమిషన్ చైర్‌పర్సన్, సభ్యుల పర్యటనకు సంబంధించి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి అవసరమైన ఏర్పాట్లను ముందస్తుగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# ఓజిలి రెవెన్యూ కార్యాలయంలో 'సర్వే' దందా

ఓజిలి, సెప్టెంబర్ 25, మహి న్యూస్: రైతులకు, సామాన్య ప్రజలకు అండగా నిలవాల్సిన రెవెన్యూ యంత్రాంగం ఓజిలి మండలంలో అవినీతి అడ్డాగా మారిందనే విమర్శలు తీవ్రమవుతున్నాయి. భూముల సరిహద్దుల గుర్తింపు, సబ్ డివిజన్ల కోసం దరఖాస్తు చేసుకున్న సామాన్యులను కొందరు సర్వే అధికారులు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. కార్యాలయానికి వచ్చే దరఖాస్తుదారుల నుండి నిస్సిగ్గుగా డబ్బులు డిమాండ్ చేస్తూ, "మామూళ్లు" ఇచ్చుకున్న వారికే మొదటి ప్రాధాన్యత ఇస్తున్నారని బాధితులు వాపోతున్నారు.

### మండలంలో ప్రాంతాన్ని బట్టి రేట్లు ఫిక్స్!

బాధితులు మరియు స్థానికుల కథనం ప్రకారం, ఓజిలి మండల రెవెన్యూ కార్యాలయంలో సర్వే నివేదిక ఇవ్వడానికి ఒక నిర్దిష్ట ధరల పట్టిక నడుస్తోంది. భూమి ఉన్న ప్రాంతం, దాని విలువ మరియు దరఖాస్తుదారుడి అవసరాన్ని బట్టి రూ. 1,500 నుండి రూ. 10,000 వరకు లంచం వసూలు చేస్తున్నట్లు, ప్రభుత్వ నిబంధనల ప్రకారం చెల్లించాల్సిన అధికారిక చలానా రుసుము ఏమోగానీ, ఈ అదనపు వసూళ్లు ఇవ్వనిదే ఫైలు ముందుకు కదలడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### డబ్బులిస్తేనే ప్రాధాన్యత.. లేదంటే అంతులేని ఆలస్యం!

ముందుగా దరఖాస్తు చేసుకున్న వాటిని పక్కనబెట్టి, లంచాలు ఇచ్చిన వారి దరఖాస్తులకే అధికారులు అత్యంత వేగంగా సర్వేలు పూర్తి చేసి రిపోర్టులు ఇస్తున్నారని, లంచం ఇవ్వడానికి నిరాకరించిన, ఆలస్యం చేసిన వారి దరఖాస్తులను నెలల తరబడి పెండింగ్‌లో పెడుతున్నారని, కొన్ని సందర్భాల్లో సాంకేతిక కారణాలు సాకుగా చూపి తిరస్కరిస్తున్నారని బాధితులు పేర్కొంటున్నారు.

### ఉన్నతాధికారులు స్పందించాలి.

మండల కేంద్రంలో బహిరంగంగానే సాగుతున్న ఈ అవినీతి దందాపై జిల్లా కలెక్టర్ మరియు రెవెన్యూ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఓజిలి మండల సర్వే విభాగంలో జరుగుతున్న అక్రమాలపై ప్రత్యేక నిఘా ఉంచి, అన్నీ



రికార్డులను పరిశీలించి, బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, సామాన్య రైతులకు న్యాయం చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## వెంకటగిరి 9వ బెటాలియన్ ఏపీ స్పెషల్ పోలీస్ శిక్షణ పూర్తి - పాసింగ్ అవుట్ పరేడ్

వెంకటగిరి, మహి న్యూస్, సెప్టెంబర్ 25: సమాజ రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్ సిబ్బంది క్రమశిక్షణ, నిబద్ధతతో సేవలందించాలని రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ పేర్కొన్నారు. వెంకటగిరి 9వ బెటాలియన్ ఏపీ స్పెషల్ పోలీస్ (ఏపీఎస్పీ) ఆధ్వర్యంలో నూతనంగా ఎంపికైన 231 మంది ఎస్సీటీ పోలీస్ కానిస్టేబుళ్లు 9 నెలల కఠోర ఇండక్షన్ శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా 9వ బెటాలియన్ ఆవరణలో శిక్షణ ముగింపు వేడుకలు, పాసింగ్ అవుట్ పరేడ్ ను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వెంకటగిరి శాసనసభ్యులు కే. రామకృష్ణ, 9వ ఏపీఎస్పీ బెటాలియన్ కమాండెంట్/ప్రిన్సిపాల్ కె.రామచంద్ర, అడిషనల్ కమాండెంట్ ఎం.ఎల్.మనోహర్ తో పాటు పలువురు ఉన్నత పోలీసు అధికారులు, సిబ్బంది, శిక్షణార్థుల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి మాట్లాడుతూ శిక్షణలో భాగంగా క్రమశిక్షణ, శారీరక దారఢ్యం, మానసిక స్థైర్యం, ఆయుధ శిక్షణ, లా అండ్ ఆర్డర్, క్రౌడ్ మేనేజ్‌మెంట్, బందోబస్తు, అత్యవసర విధులు తదితర అంశాల్లో రిక్రూట్ కానిస్టేబుళ్లకు కఠిన శిక్షణ అందుకున్నారన్నారు. శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన 231 మంది ఎస్సీటీ పీసీ లకు అభినందనలు తెలిపారు. పోలీసు యూనిఫాం కేవలం వస్త్రం కాదని, ప్రజల నమ్మకం, ప్రభుత్వ బాధ్యత, క్రమశిక్షణ, సేవాభావానికి ప్రతీక అని పేర్కొన్నారు. ప్రతి పోలీసు సిబ్బంది "నేను ప్రజల కోసం ఉన్నాను" అనే భావనతో విధులు



నిర్వర్తించి ప్రజల విశ్వాసాన్ని పొందాలని సూచించారు. విధుల నిర్వహణలో ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ, నిజాయితీ/నిబద్ధత, ధైర్యం, మానవతా దృక్పథం, టీమ్ వర్క్ అనే ఐదు ముఖ్య సూత్రాలను పాటించాలని సూచించారు. లా అండ్ ఆర్డర్ సమస్యలు, విఐపీ భద్రత, ఎన్నికల విధులు, అత్యవసర పరిస్థితుల్లో అప్రమత్తంగా, సమయస్ఫూర్తితో వ్యవహరించాలని తెలిపారు. బాధితుల సమస్యలను ఓపికగా విని, చట్టాన్ని నిష్పక్షపాతంగా అమలు చేయడం ప్రతి పోలీసు సిబ్బంది బాధ్యత అని పేర్కొన్నారు. 231 మంది ఎస్సీటీ పీసీలకు 9 నెలలపాటు శిక్షణ అందించిన ఆర్ఐ, ఇన్‌స్ట్రక్టర్లు మరియు ఇతర సిబ్బంది సేవలను అభినందించారు. వెంకటగిరి ఎం ఎల్ ఎ మాట్లాడుతూ శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన 231 మంది ఎస్సీటీ పీసీలకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, వారు సమాజ రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణలో అంకితభావంతో పనిచేసి గౌరవప్రదమైన సేవలు అందించాలని కోరారు.

# నులిపురుగుల నిర్మూలనకు అల్బెండజోల్ మాత్రలు

## కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా విద్యాశాఖ అధికారి లక్ష్మీనారాయణ

చిత్తూరు, మహి న్యూస్, సెప్టెంబర్ 25: జిల్లాలో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని స్థానిక గవర్నమెంట్ హైస్కూల్ లో జిల్లా లక్ష్మీనారాయణ శుక్రవారం ప్రారంభించారు. పిల్లలచేత ఆల్బెండజోల్ మాత్రలను మ్రింగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల బాలబాలికలందరికీ ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉచితంగా అల్బెండజోల్ 400 ఎంజీ మాత్రలను అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. అన్ని పాఠశాలలో మధ్యాహ్న భోజనం అనంతరం ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. నులిపురుగుల కారణంగా రక్తహీనత, పోషకాహార లోపం, ఆకలి మందగించడం, నీరసం, ఆందోళన, కడుపునొప్పి, వికారం, వాంతులు, విరోచనాలు, బరువు తగ్గడం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని తెలిపారు. వీటి నివారణకు ప్రతి ఆరు నెలలకు ఒకసారి అల్బెండజోల్ మాత్రను తీసుకోవాలని సూచించారు. డిఎంఅండ్హెచ్ఓ శశిభూషణం రెడ్డి మాట్లాడుతూ... ఆల్బెండజోల్ మాత్రల వినియోగం వల్ల రక్తహీనతను నివారించడంతో పాటు పోషకాల గ్రహణశక్తి మెరుగుపడుతుందని, చదువుపై ఏకాగ్రత, నేర్చుకునే సామర్థ్యం పెరుగుతుందని వివరించారు. జిల్లాలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల ద్వారా 1 నుంచి 2 సంవత్సరాల వయస్సు గల 63,963 మంది బాలబాలికలకు అర మాత్ర, 2 నుంచి 5 సంవత్సరాల వయస్సు గల బాలబాలికలకు ఒక పూర్తి మాత్ర అందజేస్తున్నట్లు తెలిపారు. అలాగే ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో 6 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల 2,09,245 మంది విద్యార్థులకు మాత్రలు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ మరియు ప్రైవేటు ఇంటర్మీడియట్ (ఐ టి ఐ, పాలిటెక్నిక్, వొకేషనల్, నర్సింగ్) విద్యార్థులకు కూడా ఈ మాత్రలను అందజేస్తున్నట్లు తెలిపారు. నులిపురుగుల బారిన పడకుండా ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని సూచించారు. గోళ్లను చిన్నవిగా, శుభ్రంగా ఉంచుకోవడం, శుభ్రమైన మంచినీటిని తాగడం, ఆహారాన్ని ఎప్పుడూ కప్పి ఉంచడం, బహిరంగ ప్రదేశాల్లో మల విసర్జన చేయకుండా ఉండడం, బయట తిరిగేటప్పుడు తప్పనిసరిగా చెప్పులు ధరించడం, ఆహారం తినడానికి ముందు, తిన్న తరువాత, మల విసర్జన అనంతరం చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలని సూచించారు. జిల్లాలో 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల 3,10,910 మంది బాలబాలికలను గుర్తించామని, 2,102 అంగన్వాడీ కేంద్రాలు, 2,248 ప్రభుత్వ, ప్రైవేటు, ఇతర పాఠశాలలు ఉన్నట్లు తెలిపారు. డిప్యూటీ డీఈవో, సిబ్బంది ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తిరుపతి జిల్లాలోని మండలాలకు ప్రత్యేక అధికారుల నియామకం: జిల్లా కలెక్టర్ డా.వి. వెంకటేశ్వర్

తిరుపతి, మహి న్యూస్, సెప్టెంబర్ 25: మండల ప్రజా పరిషత్‌ల పాలకవర్గాల పదవీకాలం 2026 సెప్టెంబర్ 23 నాటితో ముగిసిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం మండలాలకు ప్రత్యేక అధికారులు నియమించేలా ఆదేశాలు జారీ చేయడం జరిగిందని ఇందులో భాగంగా తిరుపతి జిల్లాలోని మండలాలకు ప్రత్యేక అధికారులను నియమిస్తూ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. మండల ప్రత్యేక అధికారులు సెప్టెంబర్ 24వ తేదీ నుండి బాధ్యతలు స్వీకరించనున్నారని, వీరు కొత్తగా ప్రజాప్రతినిధులు ఎన్నిక కాబడి బాధ్యతలు చేపట్టే వరకు లేదా గరిష్టంగా ఆరు నెలల కాల పరిమితి వరకు మండల ప్రత్యేక అధికారులుగా బాధ్యతలు నిర్వహించనున్నారని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా స్థాయి అధికారులు, డిప్యూటీ డైరెక్టర్లు, ఆర్‌డీవోలు మరియు ఎంపీడీవో కంటే పై స్థాయి హోదా కలిగిన అధికారులను ఈ ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగిందని తెలిపారు.

మండల ప్రత్యేక అధికారుల వివరాలు :

చంద్రగిరి మండల ప్రత్యేక అధికారిగా చిన్నగొట్టిగల్లు పశు సంవర్ధక శాఖ ఏడి ఎ. ప్రసాద్, చిన్నగొట్టిగల్లు మండలానికి చంద్రగిరి పశు సంవర్ధక శాఖ ఏడి డా. వి రమణకుమార్, పాకాల మండలానికి పాకాల పశుసంవర్ధక శాఖ ఏడి డా.వి. శ్రీధర్, రామచంద్రపురం మండలానికి తిరుపతి భూగర్భ జల శాఖ డిడి ఆర్ శోభన్ బాబు, తిరుపతి మండలానికి తిరుపతి డి ఎల్ డి వో బి.గంగాభవాని, ఎర్రావారి పాలెం మండలానికి తిరుపతి డిఎల్పిఓ బి. సురేష్ నాయుడు, పుత్తూరు మండలానికి పుత్తూరు వ్యవసాయ శాఖ ఏడి కె.లక్ష్మీదేవి, వడమాలపేట మండలానికి పుత్తూరు పశుసంవర్ధక శాఖ ఏడి ఎస్ గురునాథ్, బి ఎన్ కండ్రిగ మండలానికి తిరుపతి ఐసిడిఎస్ పిడి ఎస్.వసంత భాయ్, కే వి బి పురం మండలానికి శ్రీకాళహస్తి డి ఎల్ డి వో సుస్మితా రెడ్డి, నాగలాపురం మండలానికి మైన్స్ అండ్ జియాలజీ ఏడి బాలాజీ నాయక్, నారాయణవనం మండలానికి జిల్లా చేనేత జౌళి శాఖ అధికారి పి విజయానంద్, పిచ్చాటూరు మండలానికి పిచ్చాటూరు పశుసంవర్ధక శాఖ ఏడి పి చంద్రశేఖర్ రెడ్డి, సత్యవేడు మండలానికి ఏపీఐఐసీ జడ్ ఎం వి.విజయ్ భరత్ రెడ్డి, వరదయ్యపాలెం మండలానికి సత్యవేడు వ్యవసాయ శాఖ ఏడి జె.సుబ్రమణ్యం, రేణిగుంట మండలానికి రేణిగుంట పశుసంవర్ధక శాఖ ఏడి డా.ఎన్.సునీత, శ్రీకాళహస్తికి శ్రీకాళహస్తి వ్యవసాయ శాఖ ఏడి ఈ రమేష్ రెడ్డి, తొట్టంబేడు మండలానికి శ్రీకాళహస్తి పశుసంవర్ధక శాఖ ఏడి ఎం గోవిందరాజ్ భాస్కర్, ఏర్పేడు మండలానికి సెట్విన్ సీఈవో డా. యశ్వంత్ లను నియమించారు. అదేవిధంగా వాకాడు మండలానికి వాకాడు పశు సంవర్ధక శాఖ ఏడి సిహెచ్ మంజుల, చిట్టమూరు మండలానికి జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి బి.రాజా సోము, నాయుడుపేట మండలానికి నాయుడుపేట వ్యవసాయ శాఖ ఏడి ఎం.నాగార్జున సాగర్, పెళ్లకూరు మండలానికి పెళ్ళకూరు పశుసంవర్ధక శాఖ ఏడి పి.ధనుంజయులు, ఓజిలి మండలానికి ఓజిలి పశుసంవర్ధక శాఖ ఏడి డా. బి గోవర్ధన్ రెడ్డి, సూళ్లూరుపేట మండలానికి సూళ్లూరుపేట డిఎల్డివో టి.చిన్న రెడ్డెప్ప, దొరవారి సత్రానికి జిల్లా పట్టు పరిశ్రమ శాఖ అధికారి కే.కిషోర్ నాయక్, తడ మండలానికి సూళ్లూరుపేట పశుసంవర్ధక శాఖ ఏడి పి.భాను ప్రసాద్, వెంకటగిరి మండలానికి వెంకటగిరి పశు సంవర్ధక శాఖ ఏడి డా.ఎం శ్రీహరి, బాలాయపల్లి మండలానికి శ్రీకాళహస్తి వ్యవసాయ శాఖ ఏడి ఇ.రమేష్ బాబు, డక్కిలి మండలానికి వెంకటగిరి వ్యవసాయ శాఖ ఏడి పి.అనసూయ లను మండల ప్రత్యేక అధికారులుగా నియమించారు.

# కర్నూలు ఎస్పీ ప్రారంభించిన మొబైల్ ఫోరెన్సిక్ ల్యాబొరేటరీ వాహనం

**అత్యాధునిక పరికరాలతో మొబైల్ ఫోరెన్సిక్ వాహనం**
**నేరస్థలాలకు నేరుగా చేరుకుని శాస్త్రీయ ఆధారాల సేకరణ**
**కేసుల దర్యాప్తులో సాంకేతిక ఆధారాలకు ప్రాధాన్యత**
**నిందితులకు శిక్ష పడేలా ఫోరెన్సిక్ ఆధారాలు కీలకం**
**శాస్త్రీయ సిబ్బంది నియామక ప్రక్రియ వేగవంతం**

కర్నూలు, సెప్టెంబర్ 25: (మహి న్యూస్): నేర పరిశోధనలో శాస్త్రీయ పద్ధతులను మరింత పటిష్టం చేసి, కేసుల దర్యాప్తును వేగవంతం చేయడంతో పాటు నిందితులకు చట్టపరంగా శిక్షలు పడేలా చేసేందుకు అత్యాధునిక సాంకేతిక పరికరాలతో కూడిన మొబైల్ ఫోరెన్సిక్ ల్యాబొరేటరీ వాహనాన్ని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ప్రారంభించారు. జిల్లా పోలీసు కార్యాలయంలోని పరేడ్ మైదానంలో శుక్రవారం పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం ఎస్పీ వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కేవలం కేసులు నమోదు చేయడమే కాకుండా, నేరాలకు పాల్పడిన వారికి చట్టపరంగా శిక్షలు పడే శాతాన్ని పెంచేందుకు శాస్త్రీయ దర్యాప్తుపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. కేసుల దర్యాప్తులో శాస్త్రీయ, సాంకేతిక ఆధారాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. జిల్లాకు కేటాయించిన మొబైల్ ఫోరెన్సిక్ ల్యాబొరేటరీ వాహనం నేర పరిశోధన విభాగాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు. ముఖ్యమైన నేరస్థలాలకు వాహనం నేరుగా చేరుకుని అక్కడ లభించే ఆధారాలను



శాస్త్రీయ పద్ధతుల్లో సేకరించే అవకాశం ఉంటుందన్నారు. వాహనంలో నేరస్థలాలను విశ్లేషించేందుకు వేలిముద్రలను కచ్చితంగా సేకరించే పరికరాలు, కంటికి కనిపించని రక్తపు మరకలను గుర్తించే ప్రత్యేక పరికరాలు, డీఎన్ఏ నమూనాల సేకరణకు అవసరమైన కిట్లు అందుబాటులో ఉన్నాయని వివరించారు. ప్రత్యక్ష సాక్షుల వాంగ్మూలాలు కోర్టు విచారణ సమయంలో మారే అవకాశం ఉన్నప్పటికీ, నేరస్థలంలో శాస్త్రీయ పద్ధతుల్లో సేకరించిన ఫోరెన్సిక్ ఆధారాలు కేసు దర్యాప్తులో కీలకంగా నిలుస్తాయని తెలిపారు. మౌఖిక, పరిస్థితుల ఆధారాలతో పోలిస్తే శాస్త్రీయ ఆధారాలకు కోర్టు విచారణలో ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు. ముఖ్యమైన నేరస్థలాల వద్దకు మొబైల్ ఫోరెన్సిక్ వాహనం వెళ్లి ఆధారాలను శాస్త్రీయ పద్ధతిలో సేకరించడం ద్వారా కేసుల దర్యాప్తును మరింత పటిష్టం చేయవచ్చన్నారు. రాబోయే రోజుల్లో వాహనాన్ని పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకువచ్చి సేవలను విస్తృతంగా వినియోగించనున్నట్లు తెలిపారు. మొబైల్ ఫోరెన్సిక్ ల్యాబొరేటరీ సేవలు నిరంతరం సమర్థవంతంగా అందేలా అర్హత కలిగిన శాస్త్రీయ సిబ్బంది నియామక ప్రక్రియను కూడా వేగవంతం చేస్తున్నామని ఎస్పీ తెలిపారు. శాస్త్రీయ దర్యాప్తు ద్వారా జిల్లాలో నేరాల విచారణ సామర్థ్యం, కేసుల పరిష్కారం మరింత మెరుగుపడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు హుస్సేన్ పీరా, కృష్ణమోహన్, డీఎస్పీలు వెంకటరామయ్య, రాఘవేంద్ర, దుర్గాప్రసాద్, ఉపేంద్రబాబు, వెంకటరమణ, ఎఫ్ఎస్ఎల్ అసిస్టెంట్ డైరెక్టర్ కుమార్, ఫింగర్‌ప్రింట్ సీఐ పవన్ కుమార్ రెడ్డి, డీసీఆర్‌బీ సీఐ గుణశేఖర్ బాబు తదితరులు పాల్గొన్నారు.



# చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించాలి

**తడి-పొడి చెత్తను తప్పనిసరిగా వేరు చేయాలి**
**వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించాలి**
**వర్మీకంపోస్ట్ తయారీతో గ్రామ పంచాయతీలకు అదనపు ఆదాయం**
**రీసైక్లింగ్ ద్వారా వ్యర్థాలను సంపదగా మార్చాలి**
**అధికారులకు జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి ఆదేశం**



కర్నూలు, సెప్టెంబర్ 25: (మహి న్యూస్): గ్రామాల్లో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను మరింత సమర్థవంతంగా నిర్వహిస్తూ తడి, పొడి వ్యర్థాలను తప్పనిసరిగా వేరు చేసి శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం గూడూరు మండలం కె.నాగలాపురం గ్రామ పంచాయతీలోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామంలో ఇంటింటి నుంచి సేకరిస్తున్న తడి, పొడి చెత్తను వేరు చేసే విధానం, వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణ, వర్మీకంపోస్ట్ తయారీ, పారిశుధ్య నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. గ్రామంలో పారిశుధ్య కార్మికులు, క్లీన్ ఆంధ్రప్రదేశ్ మిత్రుల ద్వారా ఇంటింటి నుంచి సేకరిస్తున్న చెత్తను తడి, పొడి వ్యర్థాలుగా వేరు చేస్తున్న విధానాన్ని కలెక్టర్ పరిశీలించారు. ప్లాస్టిక్ సీసాలు, గాజు సీసాలు, కాగితాలు తదితర పొడి వ్యర్థాలను ప్రత్యేకంగా వేరు చేసి నిల్వ గదిలో భద్రపరచాలని అధికారులను ఆదేశించారు. అనంతరం వాటిని పునర్వినియోగం చేసే వ్యాపారులకు విక్రయించాలని సూచించారు.



ప్రతిరోజూ సేకరిస్తున్న తడి చెత్తను ప్రత్యేక గుంతల్లో శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించి వర్మీకంపోస్ట్‌గా మార్చుతున్న విధానాన్ని కలెక్టర్ పరిశీలించారు. గ్రామంలో 12 వర్మీకంపోస్ట్ గుంతల ద్వారా నాణ్యమైన సేంద్రియ ఎరువును తయారు చేస్తూ నెలకు సుమారు రూ.15 వేల వరకు ఆదాయం పొందుతున్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించుకుని చెత్తను సంపదగా మార్చాలని కలెక్టర్ సూచించారు. వర్మీకంపోస్ట్, పునర్వినియోగ ప్రక్రియలను మరింత విస్తృతంగా చేపట్టి గ్రామ పంచాయతీలకు అదనపు ఆదాయం సమకూరేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పశుసంవర్ధక, అనుబంధ రంగాల ద్వారా స్థానికంగా ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారిస్తూ గ్రామాల్లో పారిశుధ్యాన్ని మరింత మెరుగుపరచాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# కొండారెడ్డి బురుజు వద్ద హెరిటేజ్ వాక్

**చరిత్ర, సంస్కృతి, వారసత్వంపై అవగాహన**
**యువత, విద్యార్థులకు కర్నూలు చారిత్రక వైభవాన్ని పరిచయం**
**వారసత్వ కట్టడాల పరిరక్షణపై ప్రజలకు అవగాహన**
**శనివారం గార్గేయపురం నగరవనంలో ప్రాతఃకాల నడక**



కర్నూలు, సెప్టెంబర్ 25: (మహి న్యూస్): కర్నూలు నగర చారిత్రక వైభవం, సాంస్కృతిక వారసత్వాన్ని ప్రజలు, విద్యార్థులు, యువత, పర్యాటకులకు పరిచయం చేయడంతో పాటు చారిత్రక కట్టడాల పరిరక్షణపై అవగాహన కల్పించే ఉద్దేశంతో జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో కొండారెడ్డి బురుజు వద్ద హెరిటేజ్ వాక్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పర్యాటక శాఖ అధికారి తిరుమల నాయుడు మాట్లాడుతూ కర్నూలు నగరానికి ప్రత్యేక గుర్తింపుగా నిలిచిన కొండారెడ్డి బురుజు చారిత్రక ప్రాధాన్యత కలిగిన వారసత్వ కట్టడాల్లో ఒకటని తెలిపారు. హెరిటేజ్ వాక్‌లో పాల్గొన్న వారికి కొండారెడ్డి బురుజు నిర్మాణ శైలి, చారిత్రక నేపథ్యం, కర్నూలు ప్రాంత చరిత్రతో ముడిపడిన విశేషాలను వివరించారు. శనివారం ఉదయం గార్గేయపురం వద్ద ఉన్న నగరవనంలో "ప్రకృతి ఒడిలో ప్రాతఃకాల నడక" కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తో పాటు ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, విద్యార్థులు, యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సెట్కూరు సీఈఓ డా.కె.వేణుగోపాల్ మాట్లాడుతూ కర్నూలు నగరంలోని స్థానిక చారిత్రక ప్రదేశాలపై యువతలో అవగాహన పెంపొందించడంతో పాటు, కర్నూలును ప్రముఖ పర్యాటక గమ్యస్థానంగా అభివృద్ధి చేయడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు. చారిత్రక వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాల్సిన అవసరం ఉందన్నారు. మెప్మా పీడీ శ్రీనివాసులు మాట్లాడుతూ కర్నూలు జిల్లాలోని చారిత్రక, సాంస్కృతిక, సహజ పర్యాటక ప్రాంతాలను ప్రజలకు మరింత చేరువ చేయడం, వారసత్వ కట్టడాల పరిరక్షణపై అవగాహన కల్పించడం లక్ష్యంగా జిల్లా పర్యాటక శాఖ నిర్వహిస్తున్న కార్యక్రమాలు ఉపయోగకరంగా ఉన్నాయని తెలిపారు.





కార్యక్రమంలో భాగంగా మెప్మా ఆధ్వర్యంలో వివిధ స్టాళ్లను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఆర్ఐఓ లాలెప్ప మాట్లాడుతూ "మన చరిత్ర -- మన వారసత్వం -- మన బాధ్యత" అనే సందేశంతో నిర్వహించిన హెరిటేజ్ వాక్‌లో ప్రజలు, విద్యార్థులు, యువత, వివిధ శాఖల అధికారులు పాల్గొనడం అభినందనీయమన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా యువతకు మన చరిత్ర, సంస్కృతి, వారసత్వంపై మరింత అవగాహన కలుగుతుందని తెలిపారు. అనంతరం కర్నూలు నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది ఆధ్వర్యంలో కొండారెడ్డి బురుజు పార్కులో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణతో పాటు చారిత్రక ప్రదేశాల పరిసరాలను పచ్చదనంతో, పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అధికారులు సూచించారు. కర్నూలు నగర చారిత్రక వారసత్వంపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, స్థానిక పర్యాటక ప్రదేశాలను సందర్శించేలా ప్రజలను ప్రోత్సహించడం, వారసత్వ కట్టడాల పరిరక్షణపై బాధ్యతను పెంచడం లక్ష్యంగా హెరిటేజ్ వాక్‌ను నిర్వహించినట్లు జిల్లా పర్యాటక శాఖ అధికారులు తెలిపారు.

## జిల్లా పరిషత్ ప్రత్యేక అధికారిగా కలెక్టర్ డా.ఏ.సిరి బాధ్యతలు

**జిల్లా పరిషత్ పాలక వర్గం పదవీకాలం ముగియడంతో ప్రత్యేక అధికారి నియామకం**
**అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో జాప్యం ఉండకూడదు**
**తాగునీరు, మౌలిక సదుపాయాలకు అత్యంత ప్రాధాన్యత**



కర్నూలు, సెప్టెంబర్ 25: (మహి న్యూస్): కర్నూలు జిల్లా పరిషత్ ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి బాధ్యతలు స్వీకరించారు. జిల్లా పరిషత్ పాలక వర్గం పదవీకాలం సెప్టెంబర్ 24, 2026తో ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు కలెక్టర్‌ను ప్రత్యేక అధికారిగా నియమించింది. ఈ నేపథ్యంలో శుక్రవారం జిల్లా పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అధికారిగా డా.ఏ.సిరి బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా పరిషత్ పరిధిలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, పరిపాలనా కార్యకలాపాలపై కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో ఎలాంటి జాప్యం ఉండకూడదని అధికారులకు సూచించారు. ప్రజలకు అవసరమైన తాగునీరు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి సుధాకర్‌రెడ్డి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# అవగాహనతోనే హెచ్ఐవీ రహిత సమాజం సాధ్యం

**హెచ్ఐవీ నివారణే లక్ష్యంగా విస్తృత ప్రచారం**
**జిల్లాలో హెచ్ఐవీ నియంత్రణకు ప్రత్యేక చర్యలు**
**యువత చదువు, నైపుణ్యాభివృద్ధి, కెరీర్‌పై దృష్టి పెట్టాలి**
**హెచ్ఐవీ పరీక్షలపై భయం, సిగ్గు అవసరం లేదు**
**5 కిలోమీటర్ల 'రెడ్ రన్'లో విజేతలకు బహుమతులు అందజేసిన కలెక్టర్ డా.ఏ.సిరి**



కర్నూలు, సెప్టెంబర్ 25: (మహి న్యూస్): అవగాహనతోనే హెచ్ఐవీ రహిత సమాజాన్ని సాధించగలమని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు. హెచ్ఐవీ నివారణపై ప్రజల్లో విస్తృత అవగాహన



కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఎయిడ్స్ నివారణ ప్రచారంలో భాగంగా శుక్రవారం కర్నూలులోని కోల్స్ కళాశాల నుంచి నంద్యాల చెక్‌పోస్ట్ వరకు 5 కిలోమీటర్ల 'రెడ్ రన్' నిర్వహించారు. నంద్యాల చెక్‌పోస్ట్ వద్ద జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని, పరుగు పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సుమారు 23 లక్షల మంది హెచ్ఐవీతో జీవిస్తున్నారని, ఆంధ్రప్రదేశ్‌లో సుమారు 3 లక్షల మంది, జిల్లాలో సుమారు 8 వేల మంది హెచ్ఐవీతో జీవిస్తున్నట్లు తెలిపారు. హెచ్ఐవీ నియంత్రణలో భాగంగా ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల సాధనకు చర్యలు కొనసాగుతున్నాయన్నారు. మొదటి 95 లక్ష్యంలో భాగంగా ప్రజలు తమ హెచ్ఐవీ స్థితిని పరీక్షల ద్వారా తెలుసుకునేలా పరీక్షల పరిధిని పెంచుతున్నామని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో 91 శాతం లక్ష్యాన్ని సాధించినట్లు పేర్కొన్నారు. హెచ్ఐవీ పాజిటివ్‌గా గుర్తించిన వారిలో 95 శాతం మందిని చికిత్స పరిధిలోకి తీసుకురావాలనే రెండో 95 లక్ష్యంలో 89 శాతం సాధించామని, మిగిలిన వారిని కూడా చికిత్స పరిధిలోకి తీసుకురావడంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు చెప్పారు. చికిత్స పొందుతున్న హెచ్ఐవీతో జీవిస్తున్న వారిలో వైరస్ స్థాయిని నియంత్రించే మూడో 95 లక్ష్యంలో భాగంగా జిల్లాలో 96 శాతం వైరల్ నియంత్రణ సాధించడం సంతృప్తికరమైన అంశమన్నారు. హెచ్ఐవీతో జీవిస్తున్న వారు క్రమం తప్పకుండా చికిత్స తీసుకుంటే సాధారణ జీవితాన్ని కొనసాగించవచ్చని కలెక్టర్ తెలిపారు. చికిత్స ద్వారా వైరస్ స్థాయిని నియంత్రించడం వల్ల ఇతరులకు, ముఖ్యంగా తల్లి నుంచి బిడ్డకు హెచ్ఐవీ సంక్రమణను నివారించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ ఏడాది జిల్లాలో పిల్లల్లో కొత్తగా హెచ్ఐవీ పాజిటివ్ కేసులు నమోదు కాకపోవడం సంతోషకరమైన విషయమన్నారు. అయితే ముగ్గురు గర్భిణుల్లో హెచ్ఐవీ పాజిటివ్‌గా గుర్తించామని, వారికి నిరంతర వైద్య పర్యవేక్షణ, చికిత్స అందిస్తూ వారి పిల్లలకు సంక్రమణ జరగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో హెచ్ఐవీ పరీక్షలు నిర్వహిస్తున్నామని, నిర్ధారణ కోసం 7 సమగ్ర సలహా, పరీక్షా కేంద్రాలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ వివరించారు. హెచ్ఐవీతో జీవిస్తున్న వారికి ఇతర లైంగిక సంక్రమణ వ్యాధులు, అవకాశవాద ఇన్ఫెక్షన్లు, సీడీ4 కణాల సంఖ్య తదితర అంశాలపై నిరంతర పర్యవేక్షణ, తదుపరి వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. అధిక ప్రమాద వర్గాలు ఉన్న ప్రాంతాల్లో మొబైల్ పరీక్షా కేంద్రాల ద్వారా నేరుగా పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారిని చికిత్స పరిధిలోకి తీసుకువస్తున్నామని చెప్పారు. హెచ్ఐవీ పరీక్ష చేయించుకోవడంలో ఎలాంటి సిగ్గు, భయం అవసరం లేదని, అవసరమైన యువత ముందుకు వచ్చి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. యువత తమ విలువైన సమయాన్ని వృథా చేయకుండా చదువు, నైపుణ్యాభివృద్ధి, ఉద్యోగం, భవిష్యత్ లక్ష్యాలపై దృష్టి పెట్టాలని కలెక్టర్ సూచించారు. తల్లిదండ్రులు, పెద్దలు ఇచ్చే మంచి సూచనలను పాటిస్తూ భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకోవాలన్నారు. జీవితంలో ఆర్థిక, ఆరోగ్య లేదా ఇతర సమస్యలు ఎదురైనా ధైర్యంగా వాటిని అధిగమించి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ద్వేషం, ఈర్ష్య, ప్రతికూల ఆలోచనలకు దూరంగా ఉంటూ సానుకూల దృక్పథంతో జీవించాలని యువతకు సూచించారు. ప్రస్తుత వయస్సు, సమయం తిరిగి రావని, అందువల్ల భవిష్యత్ లక్ష్యాలను నిర్దేశించుకుని విలువైన సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు కలెక్టర్ సూచించారు. అనంతరం వైద్య ఆరోగ్య శాఖ, ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన 5 కిలోమీటర్ల హెచ్ఐవీ--ఎయిడ్స్ అవగాహన 'రెడ్ రన్'లో ప్రతిభ కనబరిచిన విజేతలకు కలెక్టర్



ట్రోఫీలు అందజేశారు. పురుషుల విభాగంలో మొదటి బహుమతి సాధించిన పి.బషీర్, రెండో బహుమతి సాధించిన కె.వెంకట భారత్, మహిళల విభాగంలో మొదటి బహుమతి సాధించిన డి.వెంకటేశ్వరి, రెండో బహుమతి సాధించిన పి.రామలక్ష్మికి కలెక్టర్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.కామేశ్వర ప్రసాద్, జిల్లా కుష్ఠు, ఎయిడ్స్, టీబీ అధికారి డా.భాస్కర్, జిల్లా సామాజిక అభివృద్ధి అధికారి భూపతిరావు, క్లస్టర్ కార్యక్రమ నిర్వాహకుడు అలీ హైదర్ తదితరులు పాల్గొన్నారు.

# రీ-సర్వే దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించాలి

**ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలి**
**భూ సమస్యల పరిష్కారంలో భూయజమానులకు ముందస్తు సమాచారం ఇవ్వాలి**
**పెండింగ్ దరఖాస్తులను ప్రాధాన్యతతో పరిష్కరించాలి**
**పశుసంవర్ధక యూనిట్లకు బ్యాంకు రుణాల మంజూరుపై ప్రత్యేక దృష్టి**
**అధికారులకు జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి ఆదేశం**



కర్నూలు, సెప్టెంబర్ 25: (మహి న్యూస్): ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండి ప్రభుత్వ సేవలను సత్వరంగా అందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు. రీ--సర్వేకు సంబంధించిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం అర్హతలను నిర్ధారించిన అనంతరం ఎలాంటి జాప్యం లేకుండా పరిష్కరించాలని సూచించారు. నిర్ణీత గడువులను పాటిస్తూ పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించాలని ఆదేశించారు. శుక్రవారం గూడూరు మండలం కె.నాగలాపురం స్వర్ణ గ్రామ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలో అందుబాటులో ఉన్న సిబ్బంది, వివిధ శాఖలకు సంబంధించిన సేవలు, ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులు, అర్జీలు, భూ సమస్యలు, రీ--సర్వే దరఖాస్తుల పరిష్కార ప్రక్రియ తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. రీ--సర్వే దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన, క్షేత్రస్థాయి విచారణ, దరఖాస్తుదారులకు నోటీసులు జారీ చేసే విధానంపై వివరాలు తెలుసుకున్నారు. దరఖాస్తులు సంబంధిత గ్రామ రెవెన్యూ అధికారి లాగిన్‌కు చేరిన అనంతరం క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహిస్తున్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. రీ--సర్వే దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి సత్వరంగా పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించే ముందు సంబంధిత భూయజమానులు, హక్కుదారులకు ముందస్తుగా నోటీసులు జారీ చేసి, నిర్ణీత తేదీన వారికి సమాచారం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. భూమి హద్దులు, ఆక్యుపెన్సీ, రికార్డులకు సంబంధించి వివాదాలు ఉన్నప్పుడు సంబంధిత పక్షాలందరికీ సమాచారం ఇచ్చి నిబంధనల ప్రకారం విచారణ నిర్వహించాలని స్పష్టం చేశారు. రీ--సర్వే అనంతరం భూమి విస్తీర్ణంలో వ్యత్యాసాలు ఉన్న కేసులను నిబంధనల ప్రకారం పరిశీలించి, అవసరమైన సందర్భాల్లో పునఃసర్వే చేపట్టాలని సూచించారు. ఆన్‌లైన్ రికార్డులు, క్షేత్రస్థాయిలో ఉన్న భూమి పరిస్థితి మధ్య వ్యత్యాసాలు ఉంటే సంబంధిత రికార్డులను సమగ్రంగా పరిశీలించి, అర్హత మేరకు సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామ కార్యాలయానికి వస్తున్న రీ--సర్వే, పట్టాదారు పాస్‌బుక్‌లు, పేర్ల నమోదు, ఉమ్మడి నమోదు, భూమి విభజన, భాగస్వామ్య విభజన తదితర దరఖాస్తులపై కూడా కలెక్టర్ ఆరా తీశారు. భూ లావాదేవీల్లో ఎలక్ట్రానిక్ గుర్తింపు నిర్ధారణ ప్రక్రియ ప్రాధాన్యతను ప్రజలకు వివరించాలని సూచించారు. భూముల క్రయవిక్రయాలు, హక్కుల మార్పిడి వంటి సందర్భాల్లో సంబంధిత వ్యక్తులకు సమాచారం అందేలా వ్యవస్థను సమర్థవంతంగా అమలు చేయాలని కలెక్టర్ తెలిపారు. రిజిస్ట్రేషన్, రెవెన్యూ రికార్డుల్లో మార్పులకు సంబంధించిన ప్రక్రియలను నిబంధనల మేరకు నిర్వహిస్తూ ప్రజలకు అవసరమైన సమాచారాన్ని అందించాలని ఆదేశించారు.

### పశుసంవర్ధక యూనిట్లకు రుణాలపై దృష్టి

అనంతరం గ్రామంలో పశుసంవర్ధక శాఖ ద్వారా అమలు చేస్తున్న పథకాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. పశుసంవర్ధక యూనిట్ల ఏర్పాటుకు గ్రామం నుంచి ఎన్ని దరఖాస్తులు వచ్చాయనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తుల్లో కొన్ని బ్యాంకు రుణాల మంజూరులో సమస్యలు ఉన్నట్లు అధికారులు వివరించడంతో జిల్లా స్థాయి అధికారులు, లీడ్ బ్యాంకు మేనేజర్, సంబంధిత బ్యాంకు అధికారులతో సమన్వయం చేసుకుని సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. అర్హులైన లబ్ధిదారులకు పశు సంవర్ధక యూనిట్ల ఏర్పాటుకు బ్యాంకు రుణాలు అందేలా శాఖాధికారులు బ్యాంకులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి చేరేలా క్షేత్రస్థాయి అధికారులు చొరవ చూపాలని ఆదేశించారు. గ్రామ కార్యాలయానికి వచ్చే ప్రజల దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి, వాటి పరిష్కార స్థితిని నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. ప్రజలకు అందాల్సిన ప్రభుత్వ సేవల్లో ఎలాంటి జాప్యం లేకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో శిక్షణలో ఉన్న డిప్యూటీ కలెక్టర్ ప్రియంవద, జిల్లా పంచాయతీ అధికారి భాస్కర్, తహశీల్దార్ వెంకటేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో పోషకాహారం అందేలా చర్యలు

**గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పోషకాహారం అందాలి**
**తల్లులకు పోషకాహారంపై విస్తృత అవగాహన కల్పించాలి**
**అంగన్వాడీ కేంద్రాల్లో పరిశుభ్రత, మౌలిక వసతులపై ప్రత్యేక శ్రద్ధ**
**టేక్ హోమ్ రేషన్ సకాలంలో పంపిణీ చేయాలి**
**జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి ఆదేశం**

కర్నూలు, సెప్టెంబర్ 25: (మహి న్యూస్): అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారం సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అంగన్వాడీ సిబ్బందిని ఆదేశించారు. గర్భిణులు, బాలింతలకు పోషకాహారం ప్రాధాన్యతపై అవగాహన కల్పించాలని సూచించారు. శుక్రవారం కోడుమూరు మండలం ప్యాలకుర్తి గ్రామంలోని అంగన్వాడీ-1 కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. చిన్నారులతో ఆప్యాయంగా మాట్లాడి వారికి అందుతున్న ఆహారం, విద్యాబోధన, మౌలిక వసతులపై వివరాలు తెలుసుకున్నారు.





అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల హాజరును ప్రతిరోజూ పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. కేంద్రాల్లో పరిశుభ్రత, తాగునీరు, మరుగుదొడ్ల



నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పిల్లలకు అవసరమైన మౌలిక వసతులను పరిశీలించిన కలెక్టర్.. మరుగుదొడ్లను పిల్లలు తప్పనిసరిగా ఉపయోగించేలా సిబ్బంది అవగాహన కల్పించాలని ఆదేశించారు. కేంద్రంలో ఏర్పాటు చేసిన పోషకాహార ప్రదర్శనను కలెక్టర్ పరిశీలించారు. గుడ్లు, పాలు, రాగిజావ, చిరుధాన్యాలు, పప్పుధాన్యాలు, ఖర్జూర, చిక్కి తదితర పోషకాహార పదార్థాల ప్రయోజనాలను తల్లులు, గర్భిణులకు అర్థమయ్యేలా వివరించాలని అంగన్వాడీ సిబ్బందికి సూచించారు. చిన్నారులతో కలెక్టర్ ముచ్చటిస్తూ అంగన్వాడీ కేంద్రంలో ఏమి నేర్చుకున్నారో అడిగి తెలుసుకున్నారు. చిన్నారులు సంఖ్యలు, గణాంకాలు, ఏబీసీ అక్షరాలను చక్కగా చెప్పడంతో కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేసి వారిని అభినందించారు. చిన్నారులకు స్వయంగా చాక్లెట్లు అందించి ఇదే విధంగా బాగా చదువుకోవాలని సూచించారు. చదువుతో పాటు పాలు, కోడిగుడ్లు వంటి పోషకాహారాన్ని కూడా తీసుకోవాలని పిల్లలకు తెలిపారు. చిన్నారులకు పాఠాలను మరింత బాగా బోధించాలని అంగన్వాడీ ఉపాధ్యాయురాలిని ఆదేశించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలోని నిల్వ గదిని పరిశీలించిన కలెక్టర్ పోషకాహార పదార్థాలను సక్రమంగా నిల్వ చేసి, పిల్లలు, గర్భిణులు, బాలింతలకు క్రమం తప్పకుండా అందేలా చూడాలని ఆదేశించారు. టేక్ హోమ్ రేషన్ పంపిణీ, ఆన్‌లైన్ నమోదు, ఇంటి సందర్శనల వివరాలను పరిశీలించారు. లబ్ధిదారులందరికీ నిర్దేశిత సమయంలో టేక్ హోమ్ రేషన్ అందేలా చూడాలని, పంపిణీ అనంతరం వివరాలను ఆన్‌లైన్‌లో సక్రమంగా నమోదు చేయాలని సూచించారు. గర్భిణులు, బాలింతలు, మూడేళ్లలోపు చిన్నారుల ఇళ్లను అంగన్వాడీ సిబ్బంది క్రమం తప్పకుండా సందర్శించాలని కలెక్టర్ ఆదేశించారు. వారి ఆరోగ్య పరిస్థితి, పోషకాహారం, అవసరమైన వైద్య సేవలపై అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా గర్భధారణ సమయంలో, ప్రసవం అనంతరం తీసుకోవాల్సిన పోషకాహారంపై తల్లులకు అవగాహన కల్పించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ పీడీ విజయ, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



RNI : APTEL/25/A0108 www.mahinewsindia.com epaper: https://epaper.mahinewsindia.com

## మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పిలుపు



కడప జిల్లా/మైలవరం, సెప్టెంబర్ 25 (మహి న్యూస్): మైలవరం మండలం మైలవరం గ్రామంలోని బాలికల గురుకుల పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పాఠశాల, కళాశాల ఆవరణలో పలు మొక్కలను నాటారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కార్యక్రమంలో పాల్గొన్న వారు సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ నాగేశ్వర్ రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కొండయ్య, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పాపిరెడ్డి, నవాబుపేట యువత, పోలీసు సిబ్బంది, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గాలివీడు ప్రత్యేక అధికారిగా ఇ.శ్రీరాములు బాధ్యతలు



గాలివీడు: సెప్టెంబర్ 25(మహి న్యూస్): గాలివీడు మండల ప్రత్యేక అధికారిగా మార్క్‌ఫెడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఇ. శ్రీరాములు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మండల అధికారులు, సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు. మండలంలో ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు సక్రమంగా అమలయ్యేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి సమన్వయంతో కృషి చేయాలని అన్నారు.

మండల ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటి పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు సూచించారు. అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని పర్యవేక్షిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని శ్రీరాములు తెలిపారు.

## ఎంఈఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిచ్చికె బాబుకు ఘన సన్మానం



కడప జిల్లా/జమ్మలమడుగు, మహి న్యూస్, సెప్టెంబర్ 25: మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఎంఈఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నూతనంగా ఎన్నికైన పిచ్చికె బాబును జమ్మలమడుగు ఆర్టీసీ డిపోకు చెందిన ఎంఈఎఫ్ ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో శాలువా, పూలమాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. డిపో సంయుక్త కార్యదర్శి నీరుకట్టు గురుస్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఉద్యోగులు మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో జాతి సమస్యల పరిష్కారానికి ఎంఈఎఫ్‌తో కలిసి పనిచేస్తామని తెలిపారు. పిచ్చికె బాబు మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పిచ్చికె బాబు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అక్టోబర్ 2న కడపలో నిర్వహించనున్న ఎంఈఎఫ్ జిల్లా సదస్సుకు ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మాదిగ జర్నలిస్ట్ ఫోరం నియోజకవర్గ అధ్యక్షుడు కన్నెలూరు మల్లికార్జున, ప్రధాన కార్యదర్శి వై.సుబ్బరాయుడు, నియోజకవర్గ ఎంఈఎఫ్ అధ్యక్షుడు కె.బాల ఓబయ్య, ఆర్టీసీ ఉద్యోగులు పి.రామాంజనేయులు, ఎం.సురేష్, ఎన్.చంద్రయ్య, రమణ, గోపాల్, ఖాదరయ్య, ఎన్.సురేష్ బాబు, నియోజకవర్గ ఇన్‌చార్జి వై.చిన్నయ్య, ఎన్.సి.ఓబులేసు, బండి శరత్‌కుమార్, ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల నాయకులు బొంతల ఓబులేసు, హరికృష్ణ, నల్లప్ప, రామచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

## బిలియన్ లైఫ్ కేర్ తొలి ఉత్పత్తి
## ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికి అందించిన శశికాంత్ రెడ్డి



పులివెందుల మహి న్యూస్ సెప్టెంబర్ 25: యన్ లైఫ్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో తయారైన తొలి ఉత్పత్తిని కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డికి వైఎస్సార్‌సీపీ కడప జిల్లా ఉపాధ్యక్షులు డి.వి. శశికాంత్ రెడ్డి శుక్రవారం ఆయన నివాస ప్రాంగణంలో మర్యాదపూర్వకంగా కలిసి దృశ్యాలువాతో సత్కరించి పూల బుక్కే అందజేసి ప్రోడక్ట్ ను ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగాకంపెనీ కార్యకలాపాలు, ఉత్పత్తుల తయారీ ప్రక్రియ, సంస్థ భవిష్యత్ ప్రణాళికలకు సంబంధించిన వివరాలను శశికాంత్ రెడ్డి ఎంపీ అవినాష్ రెడ్డికి వివరించారు. అనంతరం కంపెనీకి సంబంధించిన పలు అంశాలపై వైఎస్ అవినాష్ రెడ్డి వివరాలు అడిగితెలుసుకున్నారు. బిలియన్ లైఫ్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్‌లో తయారైన తొలి ఉత్పత్తిని ఎంపీకి అందజేసిన సందర్భంగా సంస్థకు సంబంధించిన తదుపరి కార్యక్రమాలపై కూడా చర్చించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు. పివి ఎల్ కంపెనీల తయారైన తొలి ఉత్పత్తిని పరిశీలిస్తున్న ఎంపీ

## కర్నూలు జిల్లాలో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం
### 1 నుంచి 19 ఏళ్ల పిల్లలందరికీ అల్బెండజోల్ మాత్రలు
### అంగన్‌వాడీలు, పాఠశాలలు, కళాశాలల్లో ఉచితంగా పంపిణీ
### పరిశుభ్రత, వ్యక్తిగత ఆరోగ్యంపై విద్యార్థులకు అవగాహన
### అధిక జ్వరం, అలర్జీ ఉన్న పిల్లలు వైద్యుల సూచనతో మాత్రలు తీసుకోవాలి
### అధికారులకు జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి ఆదేశం



కర్నూలు, సెప్టెంబర్ 25: (మహి న్యూస్): నులిపురుగుల నివారణలో భాగంగా నిర్వహిస్తున్న జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరూ అల్బెండజోల్ మాత్రను తప్పనిసరిగా తీసుకునేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు. స్థానిక ఇందిరాగాంధీ స్మారక ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు ఉచితంగా అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పిల్లల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న పిల్లలు, గతంలో అల్బెండజోల్ మాత్ర తీసుకున్నప్పుడు అలర్జీ లేదా ఇతర ప్రతికూల ప్రభావాలు ఎదురైన వారు, ప్రస్తుతం అధిక జ్వరంతో ఉన్న పిల్లలు మాత్ర తీసుకునే ముందు తప్పనిసరిగా వైద్యాధికారిని సంప్రదించి వారి సూచనల మేరకు తీసుకోవాలని సూచించారు. నులిపురుగుల సమస్యను నివారించేందుకు మాత్రలు తీసుకోవడంతో పాటు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతను పాటించడం ఎంతో ముఖ్యమని కలెక్టర్ తెలిపారు. పిల్లలు గోళ్లను క్రమం తప్పకుండా కత్తిరించుకోవాలని, ప్రతిరోజూ స్నానం చేయాలని, భోజనం చేసే ముందు సబ్బుతో చేతులను శుభ్రంగా కడుక్కోవాలని సూచించారు. ఇళ్లలో వంట చేసే ప్రదేశం, వంట పాత్రలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వండిన ఆహారాన్ని మూతపెట్టి భద్రపరచాలని తెలిపారు. నులిపురుగుల నివారణ మాత్రతో పాటు పరిశుభ్రత అలవాట్లను పాటించడం ద్వారా పిల్లలను నులిపురుగుల సమస్య నుంచి రక్షించుకోవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో డా.కామేశ్వర ప్రసాద్, వైద్య సిబ్బంది, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సాంప్రదాయానికి సాంకేతికతను జోడించాలి

### మెరుగైన ఆరోగ్యంతోనే స్థిరమైన అభివృద్ధి
### జాతీయ కార్యశాలలో సీఈఓ ఆవుల చంద్రశేఖర్



వైవియూ, కడప, మహి న్యూస్ సెప్టెంబర్ 25 : సాంప్రదాయ పద్ధతులు, ప్రాచీన వైద్య విధానాలకు ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా జోడిస్తే మరింత మెరుగైన ఫలితాలు సాధ్యమని ఏపీ ఔషధ, సుగంధ మొక్కల బోర్డు (ఏపీఎంఏపీ) ముఖ్య




కార్యనిర్వహణాధికారి ఆవుల చంద్రశేఖర్ అన్నారు. ప్రకృతి ప్రసాదించిన ఔషధాలతో ఎలాంటి దుష్ప్రభావాలు వుండవని, మెరుగైన ఆరోగ్యం తోనే స్థిరమైన అభివృద్ధి సాధ్యమని చెప్పారు. మూలికా వైద్యం గురించి యోగి వేమన విశ్వవిద్యాలయంలోని తాళ్లపాక అన్నమాచార్య సెనేట్ హాల్లో శుక్రవారం ఒకరోజు జాతీయ కార్యశాలను ఘనంగా నిర్వహించారు. ప్రధాన వక్తగా పాల్గొన్న సిఈఓ చంద్రశేఖర్ కీలకోపన్యాసం చేశారు. "ప్రస్తుత ధోరణులు, పరిశోధన ఆవిష్కరణలు, భవిష్యత్ అవకాశాలు" అనే అంశంపై బోటనీ విభాగం ఆధ్వర్యంలో పీఎం - ఉషా సౌజన్యంతో సుదీర్ఘంగా చర్చించారు. మెరుగైన ఆరోగ్యం కోసం సంప్రదాయం, సాంకేతికతను అనుసంధానించడం ఎంతో ముఖ్యమని గుర్తుచేశారు. యోగి వేమన విశ్వవిద్యాలయం రెక్టార్ ప్రొ. ఎ.జి. దాము, రిజిస్ట్రార్ ప్రొ.ఎన్.సి. గంగిరెడ్డి, వర్సిటీ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొ. టి. శ్రీనివాస్ తమ సందేశాలనిచ్చారు. జాతీయ కార్యశాల సమన్వయకర్తగా బోటనీ విభాగ ప్రొ. ఎ. మధుసూదన రెడ్డి, నిర్వాహక కార్యదర్శులుగా పర్యావరణ శాస్త్రం ప్రొఫెసర్, పిఎం - ఉషా కో-ఆర్డినేటర్ ప్రొ. టి. చంద్రశేఖర్, వృక్ష శాస్త్ర విభాగ ప్రొఫెసర్ పులి చంద్రఓబుల్ రెడ్డి వ్యవహరించారు. రిసోర్స్ పర్సన్స్ గా బెంగళూరు ఐఎన్ఎస్ఏ శాస్త్రవేత్తలు డాక్టర్ ఆర్.ఆర్. రావు, డా. ఎం. సంజప్ప, డా. అబ్దుల్ హక్ ఉర్దూ విశ్వవిద్యాలయం (కర్నూలు) ఇన్చార్జి ఉపకులపతి ప్రొ. పి.ఎస్. షావల్లి ఖాన్, వైవియూ రసాయన శాస్త్ర విభాగ ప్రొ. ఎ.జి. దాము చక్కగా వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన జాతీయ కార్యశాలకు ప్రధాన వక్తగా హాజరైన సీఈవో ఆవుల చంద్రశేఖర్ కీలకోపన్యాసం చేశారు. ఏపీఎంఏపీ బోర్డు పనితీరును పవర్ పాయింట్ ప్రజెంటేషన్, నమూనా వీడియోల ద్వారా ప్రత్యేకంగా ప్రదర్శించారు. తాను పరిశోధించి రాసి, ప్రచురించిన అమూల్యమైన గ్రంథాల గురించి కూడా సిఈఓ క్షుణ్ణంగా వివరించారు. దాదాపు 452 రకాల మొక్కలు, 225 రకాల ఔషద పంట సాగు విధానాల గురించి తెలియజేశారు వివిధ రకాల వ్యాధులు వాటి నివారణకు ఉపయోగించాల్సిన ఔషధ మొక్కలను గురించి సీఈవో వివరించారు. వయస్సు నియంత్రణకు, చర్మం ముడతలు పడకుండా శంకు పుష్పం దోహదపడుతుందని చంద్రశేఖర్ పేర్కొన్నారు. బ్రెయిన్ చురుగ్గా ఉండటానికి, నరాలను శక్తివంతం చేయడానికి కూడా ఇది ఉపయోగపడుతుందన్నారు. వందరకాల మొక్కల సమస్యరక్షణ, పంటల సాగు, వన సంరక్షణ సమితులతో సమన్వయం గురించి సమగ్రంగా వివరించారు. ఎర్రచందనం, టేకు, రోజ్ వుడ్ లాగా ఔషధ మొక్కల పెంపకం కూడా ఎంతో విలువైందని స్పష్టంచేశారు. ఎల్ నినో ప్రభావంతో పాటు, ప్రకృతి వైపరీత్యాలకు కారణం, భూగర్భజలాల పెంపు, అగ్ని ప్రమాదాల నివారణ వంటి





వాటి గురించి చర్చించారు. మధుమేహం, మూర్ఛ, పక్షవాతం వంటి వ్యాధుల నివారణకు ఉపయోగించే ఔషధ మొక్కలను నమూనా వీడియో ద్వారా ప్రదర్శించారు. వివిధ విశ్వవిద్యాలయాలు, ప్రయోగశాలలు, పరిశోధనా సంస్థల సమన్వయంతో సీఈవో రాసి ప్రచురించిన పుస్తకాల గురించి ప్రత్యేకంగా సదస్సులో వివరించారు. దాదాపు 789 రకాల ఔషధ మొక్కల నుంచి వివిధ వ్యాధుల నివారణకు ఉపయోగించే విధానాన్ని వెల్లడించారు. ఎలాంటి దుష్ప్రభావాలు లేని ప్రకృతి ఔషద మందులు వాడడం ఆరోగ్యానికి ఎంతో ప్రయోజనకరమన్నారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ కడప సబ్ డిఎఫ్ఓ స్వామి వివేకానంద, ఏపీఎంఏపి సాంకేతిక సహాయకులు ప్రసాద్, జాతీయ కార్యశాల నిర్వహణ కమిటీ సభ్యులు డా. ఎస్. రాజగోపాల్ రెడ్డి, డాక్టర్ ఎన్. మీరావలి, డా. సి. నాగేంద్ర, బి. క్రాంతి, ఎస్. హిమబిందు, డి.వి సురేష్ బాబు, వి. విష్ణుబాబు, పలువురు విద్యార్థులు అధ్యాపకులు పర్యావరణ ప్రేమికులు, తదితరులు పాల్గొన్నారు.

# కడప జిల్లాలో మండల ప్రత్యేకాధికారుల నియామకం

## 39 మండలాలకు ప్రత్యేకాధికారుల నియామకం

మహి న్యూస్, కడప, సెప్టెంబర్ 25: కడప జిల్లాలోని 39 మండలాలకు మండల ప్రత్యేకాధికారులను నియమిస్తూ సంబంధిత అధికారులు జాబితాను విడుదల చేశారు. మండలాల వారీగా వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు, ఇతర ఉన్నతాధికారులను మండల ప్రత్యేకాధికారులుగా నియమించారు. అట్లూరు మండలానికి జిల్లా చేనేత, జౌళి అధికారి అహ్మద్ మొహిద్దీన్, బి.కోడూరుకు ఏపీసీ (ఎస్ఎస్) బి.అనురాధ, బి.మఠానికి జిల్లా మత్స్యశాఖ అధికారి నాగయ్య, బద్వేల్‌కు జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా.విజయలక్ష్మి, సి.కె.దిన్నెకు జిల్లా పరిశ్రమల అధికారి చంద్ బాషా, చక్రాయపేటకు ఏడీ మార్కెటింగ్ నరేంద్రను నియమించారు. అలాగే చాపాడుకు జిల్లా సహకార ఆడిట్ అధికారి బ్రహ్మానందరెడ్డి, చెన్నూరుకు డీఎం మార్కెట్ ఎం.పరిమళ జ్యోతి, దువ్వూరుకు ఉద్యానశాఖ ఏడీ పి.రవిచంద్రబాబు, గోపవరానికి ఏపీఐఐసీ జెడ్ఎం శ్రీనివాసమూర్తి, జమ్మలమడుగుకు జిల్లా వృత్తి విద్యాశాఖ అధికారి టి.ఎన్.వెంకటేశ్వర్లు, కలసపాడుకు ఏపీజీఎల్ఐ అసిస్టెంట్ డైరెక్టర్ ఎం.రమేష్‌కుమార్, కమలాపురానికి జిల్లా ఆడిట్ అధికారి కె.శేషగిరిని నియమించారు. ఖాజీపేటకు సీఈఓ--స్టెప్ బి.వి.ప్రసాద్‌రావు, కొండాపురానికి ఎస్‌డీసీ పి.జాన్ ఇర్విన్, లింగాలకు జిల్లా సహకార అధికారి ఎం.వెంకటసుబ్బయ్య, ముద్దనూరుకు జిల్లా పౌరసరఫరాల అధికారి కె.రఘురామ్, మైదుకూరుకు సాంఘిక సంక్షేమ శాఖ డీడీ ఎం.చింతామణి, మైలవరానికి బీసీ కార్పొరేషన్ ఈడీ కె.శివకుమారి, పెద్దముడియానికి జిల్లా పట్టు పరిశ్రమల అధికారి ఏడీ రామశివ దీక్షిత్‌లను నియమించారు. పెండ్లిమర్రికి దేవాదాయ శాఖ ఏసీ శంకర బాలాజీ, పోరుమామిళ్లకు గృహ నిర్మాణ శాఖ పీడీ వి.రాజరత్నం, ప్రొద్దుటూరుకు జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఎస్.కృష్ణ, పులివెందులకు జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి పి.రామాదేవి, రాజుపాలెంకు జాయింట్ డైరెక్టర్ వ్యవసాయ శాఖ ఎం.సుబ్రహ్మణ్యేశ్వరరావును నియమించారు. సిద్దవటానికి ఖాదీ, గ్రామీణ పరిశ్రమల బోర్డు అసిస్టెంట్ డైరెక్టర్ ఎన్.ఎన్.కృష్ణయ్య, సింహాద్రిపురానికి భూగర్భజలాల డీడీ ఎం.మురళీధర్‌రెడ్డి, తొండూరుకు జిల్లా ఉద్యానవన అధికారి ఎం.హరిప్రసాద్, వల్లూరుకు వికలాంగుల సంక్షేమ శాఖ ఏడీ ఆర్.వి.కృష్ణకిశోర్, వీరపునాయునిపల్లెకు జిల్లా సైనిక సంక్షేమ అధికారి బి.వి.రెడ్డి, వేంపల్లికి పౌరసరఫరాల డీఎం వి.నాగసుధ, వేములకు డిప్యూటీ కమిషనర్ కార్మిక శాఖ శ్రీనివాసులును నియమించారు. ఒంటిమిట్టకు ఎక్సైజ్ శాఖ ఏసీ చంద్రశేఖర్‌రెడ్డి, ఎర్రగుంట్లకు జిల్లా నైపుణ్య, ఉపాధి అధికారి సురేష్‌కుమార్, రాజంపేటకు సర్వే, భూ రికార్డుల డీడీ జె.భరత్‌కుమార్, నందలూరుకు వయోజన విద్య డీడీ ఎం.వి.సుబ్బారెడ్డి, వీరబల్లికి ఎస్‌డీసీ శివరామిరెడ్డి, టి.సుండుపల్లెకు ఫ్యాక్టరీల డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ పి.చిన్నారావును మండల ప్రత్యేకాధికారులుగా నియమించారు. మండలాల పరిధిలో ప్రభుత్వ కార్యక్రమాల అమలు, శాఖల మధ్య సమన్వయం, ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల పర్యవేక్షణ తదితర అంశాల్లో ప్రత్యేకాధికారులు కీలకంగా వ్యవహరించనున్నారు. నియమితులైన అధికారులు తమకు కేటాయించిన మండలాల్లో బాధ్యతలు చేపట్టనున్నారు.

# జెడ్పీ ప్రత్యేకాధికారిగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

### జెడ్పీ పాలకవర్గం పదవీకాలం ముగియడంతో
### ప్రారంభమైన ప్రత్యేకాధికారుల పాలన
### అన్ని మండలాలకు ప్రత్యేక అధికారుల నియామకం

కడప, మహి న్యూస్ సెప్టెంబర్ 25 : వైఎస్ఆర్ కడప జిల్లా పరిషత్ పాలకవర్గం పదవీకాలం ఇటీవల ముగిసిన నేపథ్యంలో, జిల్లా





పరిషత్ ప్రత్యేకాధికారిగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాల మేరకు జిల్లా పరిషత్‌లకు ప్రత్యేకాధికారులను నియమించగా, కడప జెడ్పీ ప్రత్యేకాధికారిగా జిల్లా కలెక్టర్ బాధ్యతలు చేపట్టారు. జిల్లా పరిషత్ కార్యాలయానికి చేరుకున్న కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరికి జెడ్పీ ముఖ్య కార్యనిర్వహణ అధికారి సుబ్రహ్మణ్యం, అధికారులు, ఉద్యోగులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సీఈఓ పుష్పగుచ్ఛం అందించి కలెక్టర్‌కు అభినందనలు తెలిపారు. అనంతరం జెడ్పీ ప్రత్యేకాధికారిగా బాధ్యతలు చేపట్టిన డా. శ్రీధర్ చెరుకూరి.. జిల్లా పరిషత్ కు సంబంధించి పలు అంశాలపై జెడ్పి సీఈఓ తో చర్చించారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని రకాల చర్యలను



ప్రణాళిక ప్రకారం చేపట్టాలని, ప్రతి ఒక్కరూ ఎన్నికల విధులను పారదర్శకంగా నిర్వహించేందుకు బాధ్యతగా పనిచేయాలని.. ఎన్నికల విధులకు కేటాయించిన సిబ్బందికి జిల్లా కలెక్టర్, జెడ్పి ప్రత్యేక అధికారి డా. శ్రీధర్ చెరుకూరి సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా జడ్పీ చైర్‌పర్సన్లు, వైస్ చైర్‌పర్సన్లు, ఎన్నికైన సభ్యుల పదవీకాలం సెప్టెంబర్ 24తో ముగియడంతో, సెప్టెంబర్ 25 నుంచి ప్రభుత్వం ఆయా జిల్లాల కలెక్టర్లను జడ్పీలకు ప్రత్యేకాధికారులుగా నియమించింది. కొత్త పాలకవర్గం ఏర్పడే వరకు జెడ్పీ పరిపాలన ప్రత్యేకాధికారి పర్యవేక్షణలో కొనసాగనుంది. అదే సమయంలో ఎంపీపీల పదవీకాలం కూడా ముగియడంతో వారి స్థానంలో అన్ని మండలాలకు ప్రత్యేక అధికారులను కూడా నియమించడం జరిగింది.

# భిక్షాటన చేసి తమ నిరసన తెలిపిన వీఆర్ఏలు




(మహి న్యూస్ సెప్టెంబర్ 15 కొత్తపేట) : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలంలో గత పది రోజులుగా వీఆర్ఏల సహాయక నిరకరణ దీక్ష కొనసాగుతుంది ఈరోజుకి పది రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా మండలంలోని వీఆర్ఏలు అందరూ కలిసి 10500 జీతంతో తమ జీవితాన్ని ఎలా నెట్టుకు రావాలని భిక్షాటన చేస్తూ వినూత్న నిరసన కార్యక్రమం చేపట్టారు. కిరాణా కూరగాయల షాపుల వద్దకు వెళ్లి పెరిగిన ధరల వివరాలు అడిగి నిత్యవసర వస్తువుల ధరలు పెరుగుతున్న 10,500 జీతంతో పనిచేసే వీఆర్ఏలమైన మేము ఎలా బ్రతకాలి అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు మా వీఆర్ఏల సమస్యలను దృష్టిలో పెట్టుకుని తెలంగాణ మాదిరి పే స్కెల్ ఇవ్వాలని నామిని వీఆర్ఏలను రెగ్యులర్ చేయాలని అర్హులు అయినా వీఆర్ఏలకు ప్రమోషన్ ఇవ్వాలని ఇవే మా ప్రధానమైన ఏమైనా డిమాండ్స్ అని తెలిపారు మా న్యాయమని డిమాండ్ తీర్చకపోతే వీఆర్ఏ లు అందరూ సహాయక నిరకరణ దీక్ష మరింత ఉధృతం చేపెడతాం అని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు. బీమశంకర్ మండల కార్యదర్శి. బాలు పిల్లంగోరు నాగభూషణం మరియు వీఆర్ఏలు పాల్గొన్నారు.





EDITOR and PUBLISHER and OWNED BY NEELI RAMASUBBAIAH, PUBLISHED AT #1/704, PARK STREET, NEAR OLD BUSTAND, JAMMALAMADUGU-516434,YSR KADAPADIST, A.PPRINTED AT VSAR PRINTERS, YSR KADAPA DIST, 516004. RNI NO : APTEL/25/A0108. Cell 90 59 58 58 98. Email : mahinewsindia@gmail.com, website : https//epaper.mahinewsindia.com